



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

19వ వసంతంలోకి ...

రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్

గురువారం 6 నవంబర్ 2025: పేజీలు 11


# ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం...

ఉపముఖ్యమంత్రి మంత్రి మల్లు భట్టి విక్రమార్క...

పరిగి నియోజక వర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యం....

పరిగి ఎమ్మెల్యే టిఆర్ఆర్....



సభలో మాట్లాడుతున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క.



సభలో మాట్లాడుతున్న పరిగి ఎమ్మెల్యే టిఆర్ఆర్.

పరిగి. మేజర్ న్యూస్ (నవంబర్ 05). నీళ్లు, నిధులు, నియామకాలతో తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన పేరుతో ప్రజల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యథానిస్తున్నదని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. వికారాబాద్ జిల్లా, పరిగి నియోజకవర్గంలో రూ.674 కోట్ల వ్యయంతో నిర్మించనున్న ఒక 400 కేవీ సబ్ స్టేషన్, తొమ్మిది 33/ 11 కెవి సబ్ స్టేషన్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. మిగతా 3లో

## సీసీఐ ప్రారంభం చేశారు...

# కొనుగోలు మరిచారు

- సమయానికి తుకాలు ప్రారంభం కాక ..
- దళారులను ఆశ్రయిస్తున్న రైతన్నలు
- తుకాల పేరుతో నట్టేట ముంచుతున్న దళారులు
- పట్టించుకోని పాలకులు ,అధికారులు



పెద్దేముల్ మంగళం జిన్నింగ్ మిల్‌లో సీసీఐ కొనుగోలు కేంద్రంను ప్రారంభం చేసిన నాయకులు- అధికారులు (ఫైల్ ఫోటో)

పెద్దేముల్,మేజర్ న్యూస్ (నవంబర్ 04)ః

పెద్దేముల్ మండలంలో పాలకులు - అధికారులు సీసీఐ కొనుగోలు కేంద్రాలను ఆర్భటంగా ప్రారంభం చేశారు. పత్తి కొనుగోలు మాత్రం మరిచారు. ఈ నెల2 (ఆదివారం) పెద్దేముల్ మండల మారేపల్లి శివారులోని సుమిత్ర కాటన్ మిల్, మంగళం జిన్నింగ్ మిల్‌ల్లో కోటపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ ఆంజయ్యు, వైస్ చైర్మన్ నారాయణరెడ్డి, వ్యవసాయ మార్కెట్ సెక్రట్రి ముఖ్రంకాన్‌తో పాటు పాలక వర్గం సభ్యులు, మండల నాయకులు అదివారం ఒకే రోజు రెండు పత్తి మిల్‌లల్లో సీసీఐ కొనుగోలు మిగతా 3లో



కంప చెట్ల మధ్య లో జంగు తింటున్న పంచాయతి ట్రాక్టర్ ట్రాలీ

## పట్టించుకునే వారు లేక

# జంగుతింటున్న పంచాయతీ ట్రాక్టర్

- గ్రామపంచాయతి అవసరాలకు గత బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో సుమారు 8.50లక్షలతో కొనుగోలు చేసిన ట్రాక్టర్, ట్రాళీ, ట్యాంకర్
- నిధుల లేమితో వినియోగించ కపోవడంతో తుప్పపడుతున్న ట్రాక్టర్, ట్రాళీ, ట్యాంకర్
- అధికారులు స్పందించి ట్రాక్టర్‌ను వినియోగంలోకి తెచ్చి ప్రజాధనం దుర్వినియోగం కాకుండ చూడాలంటున్న స్థానికులు



2లో

# సొంతింటి కలను నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యం

## రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు



లబ్దిదారులకు పత్రాలు అందజేస్తున్న మంత్రి

రంగారెడ్డి, మేజర్ న్యూస్ (నవంబర్ 05)ః ఇళ్లు లేని ప్రతి నిరుపేద కుటుంబానికి సొంత ఇంటి కలను నెరవేర్చాలనే ఉద్దేశ్యంతో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని చేపట్టి అమలు చేయడం జరుగుతుందని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ, జిల్లా ఇంచార్జీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు.

బుధవారం మంత్రి క్యాంప్ కార్యాలయంలో రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజక వర్గం లో మంఖాల్ 1,మం ఖాల్-2 2848నిర్మించిన డబల్ బెడ్‌రూమ్ ఇళ్ల లబ్దిదారులకు మంజూరు పత్రాలను రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ, జిల్లా ఇంచార్జీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు పంపిణీ చేశారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ.... మిగతా 2లో

సూర్య
2
గురువారం
6 నవంబర్

# కన్నుల పండువగా కార్తీక పౌర్ణమి

గండిపేట్, మేజర్ న్యూస్ (నవంబర్ 05)కార్తీక పౌర్ణమి సందర్భంగా గండిపేట్ మండలంలో తెల్లవారుజామున నుండి దేవాలయాలు భక్తులతో కిక్కిరిసి పోయాయి. కార్తిక మాసంలో పౌర్ణమి రోజున నోములు సత్యనారాయణ స్వామి వ్రతాలు కార్తీక జ్యోతి వెలిగించే ఆచారం అనాదిగా వస్తున్న సాంప్రదాయం . ఈ రోజున కార్తీక జ్యోతిని వెలిగిస్తే శుభాలు కలుగుతాయని నమ్మకంతో. భక్తులు దేవాలయాలో కార్తీక జ్యోతిని వెలిగించడానికి బారులు తీరారు.



## కార్తీక పౌర్ణమి సందర్భంగా హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు

### “కర్మన్ ఘాట్ ఆలయంలో స్వామి వారిని దర్శించుకున్న చల్లా నరసింహారెడ్డి”



బాలాపూర్, మేజర్ న్యూస్ (నవంబర్ 05): కార్తీక పౌర్ణమి సందర్భంగా భక్తిశ్రద్ధలతో పూజలు, దీపారాధనలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా డిసిసి అధ్యక్షులు, రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ చల్లా నరసింహారెడ్డి మంగళవారం కర్మన్ ఘాట్ హనుమాన్ దేవాలయాన్ని సందర్శించి స్వామివారిని దర్శించుకున్నారు.

హనుమంతుడికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు, దీపారాధనలు నిర్వహించిన అనంతరం చల్లా నరసింహారెడ్డి దేవాలయ ప్రాంగణంలో భక్తులతో క్షేమపరిచారు. ఆలయ అభివృద్ధి, సదుపాయాల విస్తరణకు తన వంతు సహకారం అందిస్తానని ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ ఈదులకంటి సత్యనారాయణ రెడ్డి, ఆలయ డైరెక్టర్ సంతోష్ కుమార్, మాజీ ఎంపిటిసి వెంకటేష్ గౌడ్, విజయ్ కుమార్, మాజీ కార్పొరేటర్ చల్లా కవితబాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.దీపములతో ప్రకాశించిన దేవాలయం భక్తి మయంగా మారగా, భక్తులు జై హనుమాన్ నినాదాలతో గగనం మార్మోగించారు.

## నార్సింగి మున్సిపాలిటీలో నకిలీ పత్రాలతో భవన నిర్మాణ అనుమతులు జారీ చేయబడును

- ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఎల్.ఆర్.ఎస్. మంజూరు చేయబడును
- అవినీతి, అక్రమాల్లో నార్సింగి మున్సిపాలిటీ టాప్
- మీడియాలో కథనాలు వచ్చిన చర్యలు శూన్యం,
- అవినీతి అక్రమాల్లో మునిగి తేలుతున్న టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు, మున్సిపల్ కమిషనర్






హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: రాష్ట్ర ప్రభుత్వం ప్రజా అవసరాలకు అనుగుణంగా ప్రభుత్వం చట్టాలను జీ.ఓ,లను తీసుకొస్తుంది... ప్రభుత్వ విధివిధానాలను, నియమ, నిబంధనలను ..బాధ్యతగా నిబద్ధతతో విధులు నిర్వహించి ప్రభుత్వ చట్టాలకు లోబడి విధులు నిర్వహించాల్సిన బాధ్యత ప్రతి ప్రభుత్వ ఉద్యోగిపై ఉంది.. కానీ కొందరు ప్రభుత్వ ఉద్యగులు, క్రింది స్థాయి సిబ్బంది నుండి ఉన్నతాధికారుల వరకు అవినీతి, అక్రమాల్లో మునిగి తేలుతున్నారు.. అందుకు ఎన్నో ఉదాహరణలు ఉన్నాయి...రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న ఏ.సి.బి. దాడుల్లో ప్రతి రోజు ఏదో ఒక చోట ప్రభుత్వ ఉద్యోగి పట్టుబడుతూనే ఉన్నారు... ఏ.సి.బి.దాడులు జరిగిన , ఫిర్యాదులు వచ్చిన, మీడియాలో కథనాలు వచ్చిన ఐ.డోంట్ కేర్ అంటూ లైట్ తీసుకుంటూ.. అవినీతి, అక్రమాలు మా సొంతం అంటూ బహిరంగంగా బాధ్యతలు మరిచి విధులు నిర్వహిస్తున్న.. నర్సింగి మున్సిపాలిటీ టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు, మున్సిపల్ కమిషనర్.. నర్సింగి మున్సిపాలిటీ పరిధిలోని సర్వే నెంబర్ 149, ప్లాట్ నెంబర్ 11, బ్లాక్ సి.. 1/10 ఈ సర్వే నెంబర్ అప్రూవ్డ్ లే ఔట్ కాదు.. కానీ ఓ నిర్మాణ దారుడు నకిలీ ధృవ పత్రాలతో ఎల్.ఆర్.ఎస్.. తీసుకోవడం, నాలుగు అంతస్తులకు అనుమతులు తీసుకొని, ఐదు అంతస్తులు నిర్మించడం,ఓ నిర్మాణ సంస్థ సర్వే నెంబర్ 340/3, 340/4 ప్లాట్ నెంబర్ 7,8 , ఐదు అంతస్తులకు అనుమతులు తీసుకున్నారు.. తీసుకున్న అనుమతుల కన్నా అదనంగా సుమారుగా 160 గజాలలో నిర్మాణ పనులు జరుగుతున్నాయి... వీటికి నిబంధనలకు విరుద్ధంగా ఎల్.ఆర్.ఎస్.. మంజూరు చేయడం జరిగింది.. నార్సింగి మున్సిపాలిటీ టౌన్ ప్లానింగ్ సిబ్బంది ,మున్సిపల్ కమిషనర్... ఈ అక్రమ నిర్మాణాల అవకతవకలపై వ్రాత పూర్వకంగా ఫిర్యాదు చేయడం జరిగింది... అక్టోబర్ 13, 22 న, సూర్య దిన పత్రికలో వార్త కథనాలు ప్రచురించడం జరిగింది. ఈ అక్రమ నిర్మాణాల అవకతవకలపై మున్సిపల్ కమిషనర్ వివరణ కోరగా నోటీసులు జారీ చేయడం జరిగింది అని వివరణ ఇవ్వడం జరిగింది... నోటీసులు జారీ చేయడం అంటే అక్కడ తప్పు జరిగినట్టే కదా... కమిషనర్ అవినీతి , అక్రమాల్లో తన పాత్ర లేక పోతే, చట్ట పరమైన




చర్యలు తీసుకొని, సంబధిత నకిలీ పత్రాలతో అనుమతులు పొందిన సదరు యజమానులపై క్రిమినల్ కేసులు పెట్టాలి. ఈ అవకతవకలపై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి అవినీతి బాగోతాలు బహిర్గాంతం చేయాలి... కానీ..కమిషనర్ మౌనం వెనుక ఆంతర్యం ఏమిటి.. అందుకున్న చీకటి ముడుపులేనా ప్రధాన కారణం.. నార్సింగి మున్సిపాలిటీ కమిషనర్, టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు అవినీతి, అక్రమాలు ఇవన్ని ఎక్కడ లేవు అంత కామన్ అని లైట్ తీసుకుంటారా...!విధుల పట్ల నిబద్ధతతో చట్ట పరమైన చర్యలు తీసుకుంటారో లేదా మరో కథనంతో మీ ముందుకు..

### పట్టించుకునే వారు లేక

# జంగుతింటున్న పంచాయతీ ట్రాక్టర్

మాడ్గుల, మేజర్‌న్యూస్ (నవంబర్ 05): మాడ్గుల మండలం జర్పులతాండ గ్రామపంచాయతిలో పారిశుధ్య కార్యక్రమాలతో పాటు హరితాహారం మొక్కలకు నీరందించడంతో పాటు స్థానికుల తాగునీటి అవసరాల నిమిత్తం గత బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో సుమారు 8లక్షల 50వేల రూపాయలు వెచ్చించి కొనుగోలు చేసిన ట్రాక్టర్, ట్రాళి, ట్యాంకర్ గతకొన్ని నెలలుగా పట్టించుకునేవారు లేక నిరూపయోగంగా మారాయి. గ్రామపంచాయతిలకు నిధుల లేమా లేక ట్రాక్టర్ నిర్వాహణ ఖర్చులు మిగిల్చుకునేందుకో గాని లక్షల రూపాయల ప్రజాధనంతో కొనుగోలు చేసిన ట్రాక్టర్, ట్రాళీ, ట్యాంకర్లు జర్పులతాండ గ్రామపంచాయతిలో కంపచెట్ల మధ్యన తుప్పుపట్టే దశకు చేరికనిపించాయి.గతంలో ప్రభుత్వం నుండి సకాలంలో నిధులు రాకున్నా జర్పులతాండ సర్పంచ్‌గా పనిచేసిన జర్పుల హీరాదేవి, మాజీ ఎంపిపి జర్పుల జైపాల్‌నాయక్‌లు సొంత నిధులతో గ్రామపంచాయతిలో పారిశుధ్య కార్యక్రమాల నిర్వాహణ మొదలు పల్లెప్రకృతివనం మొక్కలు, పంచాయతి పరిధిలోని జర్పులతాండ, జంగుతాండ, మక్తతాండ, దుబ్బతాండలలో హరితాహారం మొక్కలకు సొంత ఖర్చులతో ట్రాక్టర్‌ను, ట్రాళి, ట్యాంకర్‌లను వినియోగించేవారని, ప్రస్తుతం పట్టించుకునేవారు లేక పంచాయతి ట్రాక్టర్, ట్రాళి, ట్యాంకర్ జంగుతింటున్నట్లు స్థానికులు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా సంబంధితశాఖల అధికారులు స్పందించి లక్షల రూపాయల ప్రజాధనాన్ని దుర్వినీయోగం కాకుండ గ్రామపంచాయతి ట్రాక్టర్, ట్రాళీ, ట్యాంకర్‌లను వినియోగంలోకి తెచ్చేలా చూడాలని వారు కోరుతున్నారు.

## అకాల వర్షంతో పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

### – బీజేపీ జిల్లా సాంస్కృతిక శాఖ కోకన్వీనర్ కర్రెడ్ల నరేందర్‌రెడ్డి



కేశంపేట, మేజర్‌న్యూస్ (నవంబర్ 05): కేశంపేట మండలంలోని గ్రామాల్లో మంగళవారం కురిసిన అకాల వర్షంతో పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని బీజేపీ రంగారెడ్డి జిల్లా సాంస్కృతిక శాఖ కోకన్వీనర్ కర్రెడ్ల నరేందర్‌రెడ్డి డిమాండ్ చేశారు. మండలంలో గంటకు పైగా కురిసిన అకాల భారీ వర్షంతో రైతులు సాగు చేసిన వరి, పత్తి, మొక్కజొన్న పంటలు నీట మునిగి అపార నష్టం వాటిల్లిందని, నష్ట పోయిన రైతులు పంటల సాగు కోసం చేసిన అప్పులు ఎలా తీర్చాలో తెలియక ఆందోళనకు చెందుతున్నారన్నారు. పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం వెంటనే నష్ట పరిహారం అందించే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

గండిపేట్, మేజర్ న్యూస్ (నవంబర్ 05) నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని కార్తీక పౌర్ణమి సందర్భంగా నోము వ్రతం పూజలు నిర్వహించిన మాజీ కౌన్సిలర్ ఉషారాణి.



## సొంతింటి కలను నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యం

**మొదటిపేజీ తరువాయి...** గతంలో కోర్టు కేసు ఉండటం వలన మంఖాల్-1, మంఖాల్-2 డబల్ బెడ్‌రూమ్ ఇళ్ల పంపిణీ కార్యక్రమం ఆగిపోయిందని, కోర్టులో కేసు త్వరగా పరిష్కారం అయ్యే విధంగా ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం చొరవ తీసుకోవడం జరిగిందని, పెండింగ్‌లో ఉన్న 2848మందికి డబల్ బెడ్‌రూమ్ ఇళ్లను అందించడం జరుగుతుం దన్నారు. నిజమైన ఇళ్లు లేని నిరుపేదల సొంత ఇంటి కలలు నెరవేర్చే ఉద్దేశ్యంతో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను అందించడం జరుగుతుంద న్నారు. అన్ని సౌకర్యాలు కల్పించి డబల్ బెడ్‌రూమ్ ఇళ్లను మీకు అందించడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ నాయక్, కందుకూర్ ఆర్డీవో కె.జగదీశ్వర్‌రెడ్డి, సంబంధిత అధికారులు, జిల్లా నాయకులు కేఎల్‌ఆర్ తదితరులు ఉన్నారు.

## 7న సామూహిక వందేమాతర గీతాలాపన

హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : వందేమాతర గీతానికి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా బిజెపి పార్టీ జాతీయ నాయకత్వం దేశ వ్యాప్త వేడుకలకు పిలుపునిచ్చింది .ఈనెల 7న గన్ ఫౌండ్రీ డివిజన్లోని ప్రగతి మహావిద్యాలయ రోడ్, రాయల్ ప్లాజా చౌరస్తా, హనుమాన్ వ్యాయామశాల వద్ద వందేమాతర గీతం ఆలపించడానికి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు బిజెపి గోల్కొండ జిల్లా అధ్యక్షుడు ఉమా మహేందర్ పేర్కొన్నారు. బుధవారం గన్ ఫౌండ్రీ కార్పొరేటర్ డాక్టర్ సురేఖ ఓం ప్రకాష్ ఆధ్వర్యంలో కార్యక్రమ జిల్లా ఇన్చార్జి, ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు భీష్మ ఓం ప్రకాష్, ఇతర డివిజన్ బిజెపి నాయకులతో కలిసి మీడియా ప్రతినిధులతో ఆయన కార్పొరేటర్ ఆఫీసులో మాట్లాడారు. ఉదయం 10 గంటలకు దాదాపు 500 మందికి పైగా విద్యార్థులు, ప్రముఖులు, కార్యకర్తలతో కలిసి ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు.

# ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం...



400 కెవి సబ్ స్టేషన్‌ను శంకుస్థాపన చేస్తున్న డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క.

పరిగి. మేజర్ న్యూస్ (నవంబర్ 05). నీళ్లు, నిధులు, నియామకాల తో తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన పేరుతో ప్రజల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యథానిస్తున్నదని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. బుధవారం వికారాబాద్ జిల్లా, పరిగి నియోజకవర్గంలో రూ.674 కోట్ల వ్యయంతో నిర్మించనున్న ఒక 400 కేవీ సబ్ స్టేషన్, తొమ్మిది 33/ 11 కెవి సబ్ స్టేషన్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. నజీరాబాద్ తండాలో 24 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన 220 కె.వి సబ్టేషన్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ట్రాన్స్ఫార్మర్‌లను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎబి ఎస్ ఫంక్షన్ హాలులో ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ విద్యుత్ అందుబాటులో ఉంటే పరిశ్రమలు, అనుబంధ రంగాలు అభివృద్ధి చెంది యువతకు ఉపాధి కలుగుతుందన్నారు. ఇందులో భాగంగా అత్యంత నిరు పేదలకు 200యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు ఇవ్వడం జరిగిందని, ఇందులో భాగంగా 1,48,193 మందికి ఉచిత విద్యుత్ అందిస్తున్నట్లు తెలిపారు. పరిగి నియోజకవర్గంలో 44,465 మంది లబ్ధిదారులు ఉచిత విద్యుత్తు లబ్ధి పొందుతున్నారని అన్నారు. విద్యుత్ సౌకర్యం కల్పించడం ద్వారా పరిశ్రమలు వస్తాయని, తద్వారా పరిశ్రమలతో పాటు, అనుబంధ రంగాలు, విద్యా సంస్థలు తదితర రంగాలలో అభివృద్ధి చెంది యువతకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. రైతులకు 27 వేల 970 వ్యవసాయ పంపు సెట్లకు ఉచితంగా విద్యుత్ అందిస్తున్నామ న్నారు. బీదప్రజల సొంతింటి కల నెరవేర్చేందుకు నాలుగు లక్షల 50 వేల ఇండ్లను మంజూరు చేస్తూ, ఒక్కొక్క ఇంటికి రూ.5 లక్షల చొప్పున ఇండ్లు ను నిర్మిస్తున్నా మన్నారు. ప్రభుత్వం వచ్చిన వెంటనే ప్రతి నియోజకవర్గానికి 3500 ఇండ్లను మంజూరు చేసి ప్రతి ఇంటికి 5 లక్షల చొప్పున కేటాయించామని, రాష్ట్రవ్యాప్తంగా 4 లక్షల 50 వేల ఇండ్లను నిర్మిస్తున్నామన్నారు. 93 లక్షల కుటుంబాలకు సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని, రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద 93 లక్షల కుటుంబాలకు రూ. 10 లక్షలతో ఏ ఆసుపత్రికి వెళ్లిన వైద్యం చేస్తున్నామన్నారు. ప్రభుత్వం 60 వేల ఉద్యోగాలను కల్పించిందని, కోర్టుకు వెళ్లిన వారికి నియామక పత్రాలను అందజేశామన్నారు. తెలంగాణలో కేవలం సంక్షేమం కోసమే 1 ఒక లక్ష 600 వేల 310 కోట్లను ఖర్చు చేశామన్నారు. రైతు భరోసా, రుణమాఫీ బోనస్ సన్నబియ్యం తో పాటు అనేక సంక్షేమ పథకాల కోసం ఖర్చు చేస్తున్నామని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 100 ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను మంజూరు చేశామని ఒక్కొక్క స్కూలు 25 ఎకరాలలో 200 కోట్లతో నిర్మిస్తున్నామన్నారు. పరిగి నియోజకవర్గంలో కూడా 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూలు మంజూరు అయిందన్నారు. ఇంటర్నేషనల్ స్థాయిలో చదువు ఉండేలా ప్రపంచంతో పోటీపడేలా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లలో విద్య ఉండబోతుందని చెప్పారు.

విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ప్రజా బాట. తెలంగాణ ప్రభుత్వం విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో వారానికి మూడు రోజులు ప్రజాబాట నిర్వహించ బోతుందని



సభ హాజరైన ప్రజలు.

తెలిపారు. విద్యుత్ శాఖ అధికారులే ప్రజల వద్దకు వెళ్తారని అంబులెన్స్ లాగా ఒక వాహనం కూడా ఉంటుందన్నారు. సోలార్ విద్యుత్ ఉత్పత్తిని పెంచబోతున్నామని పేర్కొన్నారు. తెలంగాణ రైజింగ్ ను ఎవరు ఆపలేరని ఏ ఒక్క ప్రతిపక్షం కూడా ఆపలేదని స్పష్టం చేశారు., ప్రతిక్షణం ప్రజల కోసమే ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు.

**పరిగి నియోజక వర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యం....**
**పరిగి ఎమ్మెల్యే టిఆర్ఆర్....**

పరిగి నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే ముఖ్య లక్షణం అని పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి అన్నారు. అభివృద్ధిలో భాగంగా పూడూరు మండలంలో నేవీ రాడార్, పరిశ్రమలు ఏర్పాటు చేయడం వల్ల ఈ ప్రాంతం అభివృద్ధితోపాటు నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కూడా లభిస్తాయి అన్నారు. వికారాబాద్ కృష్ణ రైల్వే లైన్ పరిగి మీదుగా వెళ్లడానికి సర్వే కూడా పూర్తయిందని త్వరలో రైల్వే పనులు కూడా ప్రారంభం కానున్నట్లు ఆయన తెలిపారు. అప్ప జంక్షన్ నుండి మన్నెగూడ వరకు హైవే రోడ్డు పనులు ప్రారంభమయ్యాయని అందుకు గ్రీన్ ట్రిబ్యునల్ లో కేసు వేసిన వారితో సీఎం సూచన మేరకు తానే స్వయంగా మాట్లాడి వారిని ఒప్పించి కేసును విత్ డ్రా చేసేలా కృషి చేశానన్నారు. గతంలో కాంగ్రెస్ హయంలో 200 కెవి సబ్ స్టేషన్ మంజూరు చేస్తే టిఆర్ఎస్ ప్రభుత్వం దానిని నిలిపివేసిందన్నారు. ఇప్పుడు అదే 200 కెవి సబ్ స్టేషన్ను ప్రజా ప్రభుత్వంలో ప్రారంభిస్తున్నట్లు చాలా సంతోషంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు. ఒక్క 200 కెవి కాక 400 కె వి సబ్ స్టేషన్ తో పాటు 8 సబ్ స్టేషన్లను ప్రారంభించుకుంటున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి ,జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, పరిగి నియోజక వర్గ శాసన సభ్యులు డాక్టర్ రామ్ మోహన్ రెడ్డి,ఎస్పీడీసీఎల్ సిఎండి ముషారఫ్ అలీ ఫారుకి, ఎచ్ ఆర్ డి డైరెక్టర్ శివాజీ, జిల్లా ఎస్ పి నారాయణ రెడ్డి, వికారాబాద్ ఎస్ ఇ రవి ప్రసాద్, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



రైతులకు ట్రాన్స్ఫార్మర్లను పంపిణీ చేస్తున్న డిప్యూటీ సీఎం మరియు పరిగి ఎమ్మెల్యే.

# సీసీఐ ప్రారంభం చేశారు... కొనుగోలు మరిచారు

*మొదటిపేజీ తరువాయి...*

కేంద్రాలను అర్భాటంగా ప్రారంభం చేశారు. తీరా సుమిత్ర కాటన్ మిల్‌లో సీసీఐ ద్వార తుకాలు ప్రారంభం కాగ, మంగళం జిన్నింగ్ మిల్‌లో నేటికి తుకాలు ప్రారంభం కాలేదు. తుకాలు ప్రారంభం చేయనిది సీసీఐను ఎందుకు ప్రారంభం చేశారని పలు గ్రామాల రైతులు ప్రశ్నిస్తున్నారు.

రైతులు మాత్రం అక్కడికి తీసుకోచ్చిన పత్తిని సీసీఐ కొరుగోలు ప్రారంభం చేయకపోవడంతో కొంత మంది రైతులు దళారులను అశ్రయించ వలసి వస్తుందని పలు గ్రామాల రైతులు చెబుతున్నారు. మండలంలో రెండు సీసీఐ కొనుగోలు కేంద్రాలు ప్రారంభం చేస్తే ఎక్కడ అనుకూలం ధర ఉంటే అక్కడ విక్రయాలు చేసుకోవచ్చని రైతులు అంటున్నారు. మంగళం జిన్నింగ్ మిల్ యజమానులు మాత్రం రేపు, మాపు అంటు తుకాలు ప్రారంభం చేయలేదు. ప్రభుత్వం నుండి అనుమతి రానిది మేము ఏలా తుకాలు ప్రారంభం చేస్తామని అంటున్నారు . దీంతో ప్రతి ఏటా పత్తి రైతులకు ఇబ్బందులు తప్పడం లేదని వాపోతున్నారు. కొంత మంది సన్న చిన్న కారు రైతులు కులీలకు పెట్టుబడుల కోసం దళారులను అశ్రయించడం జరుగుతుందని అంటున్నారు. దళారులు రైతులకు నయానో... భయానో ఇస్తూ తుకాల పేరుతో నట్టేట ముంచుతున్నారు. ప్రభుత్వం సీసీఐ ద్వార క్వింటాళ్లుకు రూ.8,110 ధర ఉంటే దళారులు తేమ పేరుతో 6,500 నుండి రూ.7,000 వేలు తీసుకుంటున్నారని , అంతేగాకుండా తుకాల పేరుతో క్వింటాళ్లుకు 10కిలోల వరకు దోచుకుంటున్నారని రైతులు వాపోతున్నారు.

ప్రతి ఏటా దళారులు రైతులను దోచుకుంటున్న పట్టించుకునే వారు లేరని రైతులు అంటున్నారు. ప్రతి ఏటా రైతులను తుకాల పేరుతో మోసాలు చేస్తున్న కనీసం రెవెన్యూ, వ్యవసాయ , తుకికల అధికారులు పట్టించుకోక పోవడం సిగ్గు చేటని రైతన్నలు మండి పడుతున్నారు. గత ప్రభుత్వంలో రైతులకు తుకాల పేరుతో మోసాలు జరిగితే వెంటనే సంబందిత అధికారులు దాడులు చేసి అట్టి వారిపై చర్యలు తీసుకునేదని, ఈ ప్రభుత్వంలో రైతులకు అన్యాయాలు జరుగుతున్న పట్టించుకునే వారు కరువయ్యారని అంటున్నారు.

పెద్దేముల్ మండలంలోని ఆత్కూర్, నాగులపల్లి, రుద్రారం, పెద్దేముల్, గాజీపూర్, బుద్దారం, నర్సపూర్‌తో పాటు పలు గ్రామాలల్లో రైతులు పత్తి తీయడం ప్రారంభం చేశారు. పత్తి తీత ప్రారంభం దశలో తునికల అధికారులు ఎవరు పట్టించుకోరంటు దళారులు తుకాల పేరుతో మోసం చేస్తున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి సుమిత్ర కాటన్‌తో పాటు మంగళం జిన్నింగ్ మిల్‌లో కూడ సీసీఐ తుకాలు ప్రారంభం చేయాలని పలు గ్రామాల రైతులు కోరుతున్నారు.

## బుగ్గరామలింగేశ్వర స్వామి ఆలయానికి పోటెత్తిన భక్తులు



**వికారాబాద్, మేజర్ న్యూస్ (నవంబర్ 05)ః**

గురుపౌర్ణమి సందర్భంగా బుగ్గరామలింగేశ్వర స్వామి ఆలయానికి భక్తులు పోటెత్తారు. బుధవారం ఉదయం నుండి సాయంత్రం వరకు స్వామి వారి ధర్శనం కోసం భక్తుల రద్దీ కొనసాగింది. ప్రతి ఏటా ఎంతో ప్రతిష్టాత్మకంగా కొనసాగే ఈ పండుగ ఈ సారి కూడా భక్తులు భక్తి శ్రద్దలతో జరుపుకున్నారు. స్వామి వారి ఆలయం నుండి ప్రధాన రోడ్డు వద్ద ఉన్న కమాన్ వరకు క్యూలైన్‌లో నిలుచొని భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు. వికారాబాద్ పట్టణంతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు స్వామి వారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ వేడుకలకు ఆలయ సిబ్బంది తగు ఏర్పాటు చేశారు.

సూర్య
4
గురువారం
6 నవంబర్

# భక్తిశ్రద్ధలతో కార్తీకపౌర్ణమి పూజలు

చేవెళ్ల, మేజర్‌న్యూస్ (నవంబర్ 5)ః కార్తీక పౌర్ణమి సందర్భంగా చేవెళ్ల డివిజన్ పరిధిలోని అన్ని మండలాల్లో ఉన్న దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. బుధవారం కార్తీక పౌర్ణమి సందర్భంగా చేవెళ్ల మండల కేంద్రంలోని శ్రీలక్ష్మివెంకటేశ్వర స్వామి దేవాలయం, శివాలయం, హనుమాన్ దేవాలయం, కౌనగట్టు శివాలయం వద్ద భక్తులు ఉదయం తెల్లవారు జాము నుంచి రాత్రి వరకు కార్తీక దీపాలను వెలిగించి తమ మొక్కులు తీర్చుకున్నారు. దీంతో ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. భక్తులు ఉదయాన్నే స్నానం ఆచరించి శివాలయాలకు చేరుకుని అభిషేకాలు నిర్వహించారు. మహిళలు తమ కోరికలు తీరేందుకు కార్తీక దీపాలను వెలిగించడం జరుగుతుందన్నారు. కార్తీక దీపాలను శ్రీలక్ష్మివెంకటేశ్వర స్వామి వారి పుష్కరిణిలో వదిలిపెట్టారు. మరికొంత మంది ఇంట్లో నోముల పూజలు, సత్యనారాయణస్వామి వారి వ్రాతాలను నిర్వహించుకున్నారు. దైవనామస్మరణతో దేవాలయ ప్రాంగణాలు మార్మోగాయి. ఈ కార్యక్రమంలో మహిళలు, భక్తులు తదితరులు ఉన్నారు.



# బుగ్గజాతరలో జనసందోహం

- పోటెత్తిన భక్తులు
- భక్తుల కొంగుబంగారం.. బుగ్గరామలింగేశ్వర స్వామి
- ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి
- ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే







మంచాల, మేజర్ న్యూస్ (నవంబర్ 05) : కార్తీక పౌర్ణమి సందర్భంగా మండలంలోని ఆరుట్ల బుగ్గ రామలింగేశ్వర స్వామిని జాతర అత్యంత వైభవంగా జరిగింది. భక్తులు వేకువజాము నుంచే జాతరకు తరలివచ్చారు. మహిమాన్విత క్షేత్రంగా ప్రసిద్ధిగాంచిన బుగ్గజాతరకు వచ్చిన భక్తులు రామలింగ్వేశర స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. నీటి గుండంలో స్నానాలు ఆచరించి, స్వామి వారి దర్శనం కోసం బారులు తీరారు. జాతరకు ఇబ్రహీంపట్నం నుండి ప్రత్యేక బస్సులను నడిపించారు.

★ ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే

భక్తుల కొంగుబంగారం బుగ్గరామలింగేశ్వర స్వామి అని ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని బుగ్గరామలింగేశ్వర స్వామిని ఆయన దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్వామి వారిని కొలిస్తే.. కోరికలు తీరుతాయని భక్తుల నమ్మకమని తెలిపారు. అందుకే 15 రోజుల పాటు జరిగే బుగ్గజాతరకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు. ఆయన వెంట పిఏసిఎస్ చైర్మెన్ హన్మంత్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి, నరేందర్ రెడ్డి, ఆలయ కమిటీ చైర్మెన్ అనంగళ్ల యాదయ్య, జయానందం, జైపాల్ రెడ్డి, ఉపేందర్ రెడ్డి, మంథని శివ యాదవ్, రాజేష్ యాదవ్, ఆలయ కమిటీ సభ్యులు, నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా మైసిగండి మైసమ్మ దేవత వార్షిక బ్రహ్మోత్సవాలు

- ఈనెల 10వరకు కొనసాగే ఉత్సవాలకు జిల్లా నలుమూలల నుండి తరలిరానున్న భక్తులు
- ఆలయ ఫౌండర్‌ట్రస్టీ, కార్యనిర్వాహణాధికారిణిల ఆధ్వర్యంలో భక్తులకు విశాల వసతులు
- తొలిరోజు అమ్మవారికి ప్రత్యేక పూజలు, క్షీరాభిషేకంతో ఉత్సవాలు ప్రారంభం









కడ్తాల్, మేజర్‌న్యూస్ (నవంబర్ 05):కడ్తాల్ మండలం మైసిగండి మైసమ్మ దేవాలయ, శివాలయరామాలయ వార్షీక బ్రహ్మోత్సవాలు బుధవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈనెల 10వరకు కొనసాగే ఉత్సవాలకు రంగారెడ్డి జిల్లా నలమూలల నుండే కాకుండ సమీప జిల్లాలైన మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, నల్లగొండ జిల్లాలు, హైద్రాబాద్ వంటి పట్టణం నుండి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తారని ఆలయ ఫౌండర్‌ట్రస్టీ రామావత్ లక్ష్మిసిరోళి, కార్యనిర్వాహణాధికారిణి ఆర్. స్నేహలతలు తెలిపారు. ఉత్సవాలకు హాజరయ్యే భక్తుల సౌకర్యార్థం విశాల వసతులు ఏర్పాటుచేయడం జరిగిందని వారు వివరించారు. కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని ప్రతియేటా నిర్వహించే ఉత్సవాలలో భాగంగా తొలిరోజు ఋత్వికులు రాధాకృష్ణ ఆధ్వర్యంలో అమ్మవారికి క్షీరాభిషేకం, ప్రత్యేక పూజలు, కుంభహారతి, విశేష పూజలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అమ్మవారిని ఆలయ ఫౌండర్‌ట్రస్టీ, కార్యనిర్వాహణాధికారిణిలతో పాటు షాద్‌నగర్ ఏసిపి లక్ష్మినారాయణ, కల్వకుర్తి ఆర్‌డిఓ జనార్ధన్‌రెడ్డి, కడ్తాల్ సి.ఐ గంగాధర్, ఎస్.ఐ వరప్రసాద్, స్థానిక నాయకులు, వివిధ ప్రాంతాల భక్తులు దర్శించుకొని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఆర్.పి జ్యోతి, ఆలయ నిర్వాహకులు రామావత్ భాస్కర్, అరుణ్, నాయకులు జవహర్‌లాల్‌నాయక్, పాండునాయక్, లింగప్ప, వెంకటేష్, ఆయిల్ల శ్రీనివాస్‌గౌడ్, ఆలయ అర్చక ఉద్యోగులు మాధారం యాదగిరి గౌడ్, బి. చంద్రయ్య, శ్రీరాములు, అమృనాయక్, సంతోష్‌శర్మ, భానుప్రకాష్, వెంకటరమణ, బీచ్యనాయక్, పి. కృష్ణ, జి. రాములు, శ్రీనివాసులు, శ్రావణ్, మహేష్, వెంకటేష్, రవి, శ్రీను, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## చంద్రమౌళీశ్వర స్వామిని దర్శించుకున్న రామక్రిష్ణారెడ్డి



మణికొండ, మేజర్ న్యూస్ (నవంబర్ 5)ః కార్తీక పౌర్ణమి పవిత్రమైన రోజు పురస్కరించుకొని మణికొండ మున్సిపల్‌లోని గోల్టెన్ టెంపుల్‌లో శ్రీ చంద్రమౌళీశ్వర స్వామి దర్శనం చేసుకున్నారు. మణికొండ మున్సిపల్ మాజీ కౌన్సిలర్ రామక్రిష్ణారెడ్డి, ఈ సందర్భంగా శివుడికి ప్రత్యేక పూజలు చేసి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో నార్సింగి మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ శ్రీరాములు, మర్కెట్ కమిటీ డైరెక్టర కుమార్, నాయకులు శ్రవణ్, గంగాధర్, మాల్యాద్రి నాయుడు త దితరులు పాల్గొన్నారు.

## హైడ్రాకు ధన్యవాదాలు తెలిపిన స్థానికులు



మణికొండ, మేజర్ న్యూస్ (నవంబర్ 5)ః మణి కొండ మున్సిపల్‌లోని శ్రీ వెంకటేశ్వర రెసిడెన్షియల్ కాలనీలో మొత్తం 13,335 చదరపు గజాల ఓపెన్ స్పెస్‌లో ఇప్పటికే 1,600 చదరపు గజాల పార్క్ భూమిని హైడ్రా రక్షించినందుకు కాలనీ ప్రజలు కమిషనర్ రంగ నాథ్‌కి ధన్యవాదాలు తెలిపారు స్థానికులు. సంఘం అధ్యక్షులు బోమ్ము ఉపేందర్‌నాథ్ రెడ్డి ఆద్వర్యంలో వెంకటేశ్వర రెసిడెన్షియల్ కాలనీ ఆద్వర్యంలో బుధవారం కాలనీవాసులతో మొబైల్ టార్చ్ ర్యాలి నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీ అధ్యక్షులు నాగరాజు మాట్లాడుతూ సుమారు 30 ఏళ్లుగా ఆక్రమణలో ఉన్న శ్రీ వెంకటేశ్వర కాలనీ నుండి వైఎస్ఆర్ సెక్రటేరియట్ కాలనీకి కలిపే 60 అడుగుల హైటెన్షన్ రోడ్డును ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చినందుకు హైడ్రాకి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యద ర్శి ఇషాక్, స్పెక్ట్రాం విల్లాస్ అసోసియేషన్ అధ్యక్షులు షంషాద్, శివశంకర్, లక్ష్మణ్, చంద్రమౌళి, విశ్వనాథ్‌రెడ్డి, నర్సింహరెడ్డి, కోటేశ్వరరావు, చందు, శేషు, జగదీష్, నితీష్, సుజాత, సీతాక, ప్రత్యూష, రాజి, లావణ్య, మాధురి, ప్రిజాత, సుప్రియా, జ్ఞానేశ్వర్ త దితరులు పాల్గొన్నారు.

## హరీష్ రావుని కలిసిన బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కుమ్మరి శంకర్



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (నవంబర్ 05) : ఇటీవల తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు తండ్రి సత్యనారాయణ అనారోగ్యంతో మరణించడంతో జరిగింది. బుధవారం వారి ఇంటికి వెళ్లి హరీష్ రావును మర్యాదపూరవ్కంగా కలిసి వారి తండ్రి సత్యనారాయణ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించి పరామర్శించడం జరిగింది. ఈ కార్యకరమంలో తలకొండపల్లి మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కుమ్మరి శంకర్, మాజీ సర్పంచి శంకర్ నాయక్, మాజీ ఎంపీటీసీ చెల్లంపల్లి రమేష్ , మాజీ వార్డ్ సభ్యులు, కారోబార్, మాజీ విద్యా కమిటీ చైర్మన్ అంబటి లక్ష్మయ్య, తదితరులు పాల్గోన్నారు.

# చేవెళ్ల దగ్గర జరిగిన బస్ ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబాలకు అండగా ఉంటాం...




బాధిత కుటుంబాలకు చెక్‌లు ఇస్తున్న ఎమ్మెల్యే.

**తాండూరు, మేజర్ న్యూస్ (నవంబర్ 05):** చేవెళ్ల దగ్గర జరిగిన బస్ ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుంది అని తాండూరు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ బస్ ప్రమాదంలో మొత్తం 19మంది మృతి చెందాగా తాండూరు టౌన్‌తో పాటు నియోజకవర్గంకు చెందిన వారే పదమూడు మంది ఉండడం బాధాకరం అని అన్నారు. తాండూరు టౌన్‌లోని ఇందిరమ్మ కాలనీ, గౌతపూర్ రోడ్, బృందావనం కాలనీ, ఓల్డ్ తాండూరు, ప్రాంతాలకు చెందిన మృతి వాత పడ్డ వాళ్ళ ఇళ్లకు బుధవారం నాడు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్,సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, ఆర్ టీ సి, ఆర్ ఎమ్ శ్రీ లత, డిప్యుటీ ఆర్ ఏం సరస్వతి, తదితరులతో కలిసి వారి వారి కుటుంబ సభ్యులకు ఏడు లక్షల రూపాయల చొప్పున చెక్‌లు అందజేశారు. మొత్తం పదమూడు మందికి అందజేశారు.ఇందులో రాష్ట్ర ప్రభుత్వం తరపున ఐదు లక్షలు, ఆర్టీసీ సంస్థ తరపున రెండు లక్షలుకలిపి ఏడు లక్షలరూపాయల చెక్‌లు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడుతూ.... మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుంది అని అన్నారు.ఈ సంఘటన జరుగడం చాలా బాధాకరం అని అన్నారు.యాలల మండలం హాజీపూర్ గ్రామంలో తల్లీ తండ్రిని కోల్పోయిన ఇద్దరు చిన్నారి ఆడపిల్లల చదువులకు అయ్యే ఖర్చు లు ప్రభుత్వం బరిస్తుంది అని, వారికి ఇందిరమ్మ ఇళ్ళు ను మంజూరు చేయనున్నట్లు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. తాండూరు నుండి వికారాబాద్ వరకు గల రోడ్డు పనులను మూడు నెలల్లో పూర్తి చేస్తాం అని పేర్కొన్నారు.కొన్ని రోజుల నుండి నిరంతరంగా వర్షాలు పడుతున్నందున ఆలస్యం జరుగుతుంది అన్నారు. వచ్చే మూడు నెలల్లో ఈ రోడ్డును పూర్తి చేసే బాధ్యత ను తాను తీసుకుంటున్నట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి రంగ రెడ్డి జిల్లా డీసీసీబీ వైస్ చెర్మన్ రవి గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు డాక్టర్ సంపత్ కుమార్, ఉత్తమ్ చందు, ప్రభాకర్ గౌడ్, అభిబ్ లాల, రవి, తదితరులు ఉన్నారు.

- ప్రభుత్వం అన్నీ విధాలుగా అదు కుంటుంది
- ఒక్కొక్కరి తరపున ఏడు లక్షల చెక్ అందజేత
- మూడు నెలల్లో తాండూరు వికారాబాద్ రోడ్ పనులు పూర్తి చేస్తాం
- తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి వెల్లడి



వారి కుటుంబాలకు అండగా ఉంటామంటున్నా ఎమ్మెల్యే.

# ప్రభుత్వం తరపున కుటుంబానికి అన్ని విధాల అండగా నిలుస్తాం...

- తాండూరు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి
- చేవెళ్ల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ముస్కాన్ బేగం కుటుంబ సభ్యులకు ఏడు లక్షల ప్రభుత్వ పరిహారం అందించిన ఎమ్మెల్యే

**తాండూర్ రూరల్, మేజర్ న్యూస్( సెప్టెంబర్ 05):** చేవెళ్ల మండలం మీర్జగూడ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తాండూరు మండలం గౌతాపూర్ గ్రామానికి చెందిన ముస్కాన్ బేగం మృతి చెందిన సంఘటన తెలిసిన విషయమే. బుధవారం మృతురాలి తండ్రి చంద్ పాషాకు గౌతాపూర్ గ్రామంలోని తన నివాసంలో ప్రభుత్వం తరపున, ఆర్టీసీ తరఫున 7 లక్షల పరిహారం తాండూ రు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్, సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, ఆర్టీసీ ఆర్ఎం శ్రీలత, డిప్యూటీ ఆర్ఎం సరస్వతి, ఆర్టీవో వెంకట్ రెడ్డి, మేనేజర్ సురేష్ కుమార్, పరిగి డిపో మేనేజర్ కృష్ణమూర్తి, రెవిన్యూ, అధికారులు, ఎంపీడీవో విశ్వప్రసాద్, కాంగ్రెస్ నాయకులు డాక్టర్ సంపత్ కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి, ఉత్తమ్ చంద్, రవీందర్ గౌడ్, రామచంద్రారెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అజ్మత్ అలీ, ప్రవీణ్ గౌడ్, రాజు గౌడ్, శరన్ బసప్ప, హర్షవర్ధన్ రెడ్డి, రాము చెంగోల్, పంచాయతీ కార్యదర్శి ప్రక్రోజి నాయకులు ఉన్నారు.



## మహిళా ప్రాణం తీసిన నిర్లక్ష్యపు డ్రైవర్ రిమాండ్

**వికారాబాద్, మేజర్‌న్యూస్ (నవంబర్ 05):**

ఆగి ఉన్న బైక్‌లను ఢీ కొని ఒక మహిళా ప్రాణం తీసిన నిర్లక్ష్యపు డ్రైవర్‌పై కేసు నమోదు చేసి రిమాండ్ చేయడం జరిగిందని వికారాబాద్ సీఐ భీమ్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం అందాజ రాత్రి 08:00 గంటల సమయంలో రాజీవ్ నగర్ కాల నుంచి వికారాబాద్ కు వస్తున్న కారు నెం: టిఎస్ 34 2621 ను నడిపిస్తున్న ముత్తరగల్ల మహేష్ తండ్రి లక్ష్మయ్యా, కొత్తగడికి చెందిన వ్యక్తి అతివేగంగా, అజాగ్రత్తగా నడపడంతో ముగ్గురికి తీవ్ర గాయాలు కాగా ఓ మహిళా మృతి చెందింది. ఎస్ఏపి కళాశాల ముందు రోడ్డు పక్కన ఆగి ఉన్న బైక్‌లను వెనకాల నుంచి బలంగా టక్కరివ్వగా బైక్‌ల మీద ఉన్న లక్మన్, శ్రీనివాస్, చిన్నకు గాయాలు అయ్యాయి. అదే వరుసలో వెళ్తున్న మరో స్కూటీని వెనకాల నుంచి బలంగా టక్కరించాడు. దీంతో స్కూటీపై ఉన్న పింజారి భారతి, పింజారి తులసి రామ్ లకు బలమైన గాయాలు కావడంతో భారతి అక్కడిక్కడే మృతి చెందింది. అక్కడి నుంచి పారిపోతునటువంటి కారు డ్రైవర్‌ని బి జి ఆర్ చౌరస్తా సమీపాన ప్రజలు మరియు పోలీసు వారు కలిసి పట్టుకొని కార్ డ్రైవర్ ని పోలీసు వారు వికారాబాద్ పోలీస్ స్టేషన్ కి తీసుకొని వచ్చి అతనికి డ్రంక్ అండ్ డ్రైవ్ చెక్ చేయగా మద్యం తాగినట్లు రిపోర్ట్ వచ్చిన వెంటనే వికారాబాద్ స్టేషన్ హౌజ్ ఆఫీసర్ ఆ కారు డ్రైవర్ తాగి నడిపి నలుగురు వ్యక్తులకు గాయాలు చేసి ఒక మహిళ మృతికి కారమైన వ్యక్తిని అరెస్టు చేసి జైలుకు తరలించినట్లు తెలిపారు.

# తాండూరు వాసుల దుర్మరణం దురదృష్టకరం...



ముగ్గురు కూతుర్లు చనిపోయిన వారికి ప్రభుత్వం తరపున ఆర్థిక సాయం అందజేస్తున్న ఎమ్మెల్యే

**యాలాల, మేజర్ న్యూస్ (నవంబర్ 05):** చేవెళ్ల ఆర్టీసీ బస్సు ప్రమాదంలో యాలాల మండలం వాసులు దుర్మరణం చెందడం దురదృష్టకరం మృతి చెందిన కుటుంబాలకు తగిన న్యాయం జరిగేలా చూస్తామని తాండూరు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి అన్నారు.రోడ్డు ప్రమాదంలో యాలాల మండలనికి చెందిన సుమారు 6 మంది మృతి చెందగా ప్రభుత్వం తరుపున రూ.5 లక్షలు,ఆర్టీసీ సంస్థ తరుపున రూ. 2 లక్షలు మొత్తం రూ.7లక్షల చొప్పున పరిహారం ప్రకటించిన సంగతి తెలిసిందే.ఈ కార్యక్రమంలో తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి జిల్లా ఆడిషనల్ కలెక్టర్ సుధీర్, తాండూరు సబ్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్ ఆర్టీసీ అధికారులతో కలిసి పరిహారం చెక్కులను అందజేశారు. యాలాల మండలం లక్ష్మీనారాయణపూర్ గ్రామనికి చెందిన అఖిలరెడ్డి,హాజీపూర్ గ్రామానికి చెందిన భార్యా భర్తలు లక్ష్మీ,బందెప్ప, పేర్కంపల్లికి చెందిన ముగ్గురు అక్కా చెల్లెళ్లు తనూషా, సాయిప్రియ,నందిని కుటుంబాలకు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పరిహారం చెక్కులను అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ..... తల్లిదండ్రులను కోల్పోయి అనాథలైన ఇద్దరు చిన్నారులకు చదివించే బాధ్యతతో పాటు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి సొంతంగా కట్టిస్తామని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే బీఎంఆర్. సీఎం రేవంత్ రెడ్డితో మాట్లాడి ఏమి కావాలన్నా చేయిస్తానని హామీ ఇచ్చారు రోడ్డు ప్రమాదంలో బాధిత కుటుంబాలను అండగా నిలించేందుకు ప్రభుత్వం పరిహారం అందిస్తుందని అన్నారు. అదేవిధంగా ప్రభుత్వం తరుపున ఇంకా అందాల్సిన వాటిని కూడా అందించేందుకు కృషి చేస్తానని అన్నారు.ఆర్టీసీ దుర్ఘటనపై ప్రభుత్వం అధికారిక విచారణ ముమ్మరం చేసిందని అన్నారు.

మృతుల కుటుంబాలకు అండగా నిలుస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఆర్ఎం శ్రీలత ఆర్టీసీ డీప్యూటీ డీఆర్ఎం సరస్వతి,యాలాల సహకార సంఘం చైర్మన్ సురేందర్ రెడ్డి,యాలాల పేరి రాజేందర్ రెడ్డి,హన్మంత్ ముదిరాజ్ అమృతప్ప అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.




- మృతుల కుటుంబాలకు తగిన న్యాయం చేస్తాం
- ఆర్టీసీ బస్సు ప్రమాదంలో 6 మంది మృతుల కుటుంబాలకు పరిహారం 42 లక్షల రూపాయలు అందజేత
- తాండూరు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి
- హాజీపూర్ అనాథ పిల్లలకు అన్ని విధాలుగా అండగా నిలిచిన ఎమ్మెల్యే



## స్థానికులకు డబుల్ బెడ్ రూమ్ ఇవ్వడం పట్ల హర్షం

కందుకూరు, మేజర్ న్యూస్ (నవంబర్ 05) మహేశ్వరం నియోజకవర్గం లో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను స్థానికులకు ఇవ్వడం హర్షనీయమని మాజీ జెడ్పిటిసి బొక్క జంగారెడ్డి అన్నారు. బుధవారం నియోజకవర్గంలోని మంఖాల్ లో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు మినిస్టర్ క్వార్టర్స్ లో నిరుపేదలకు ప్రెసిడింగ్ లను అందించారు. ఈ సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గ ప్రజల తరపున ధన్యవాదాలు తెలుపుతూ మంత్రికి సన్మానిస్తూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కందుకూరు మండల మాజీ జెడ్పిటిసి ఏనుగు జంగారెడ్డి, మహేశ్వరం మార్కెట్ కమిటీ చైర్మన్ సభావాత్ కృష్ణ నాయక్, వైస్ చైర్మన్ చాకలి యాదయ్య, మార్కెట్ కమిటీ సభ్యులు బొమ్మకురి ప్రశాంత్ కుమార్, కంబాలపల్లి విష్ణువర్ధన్ రెడ్డి, దేవాలయ చైర్మన్ ఆలే కుమార్ కార్యకర్తలు పాల్గొన్నారు.



# రోడ్డు విస్తరణ జరగకపోవడం గత పాలకుల నిర్లక్ష్యమే

▶▶ సీఎం రేవంత్‌రెడ్డి కృషితో రోడ్డు విస్తరణ పనులు ▶▶ క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలి ▶▶ నియోజకవర్గం ఇంచార్జీ భీం భరత్



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (నవంబర్ 5): రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం మీర్జాగూడ గేట్ సమీపంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారిని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇంచార్జీ పామెన భీం భరత్ బుధవారం పరామర్శించి పండ్లు పంపిణీ చేశారు. చేవెళ్ల పట్నం మహేందర్‌రెడ్డి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న 14మందితో మాట్లాడారు. ఆరోగ్యం ఎలా ఉంది.... వైద్యం ఎలా చేస్తున్నారని వారిని అడిగి తెలుసుకున్నారు. తమ కళ్లముందే జరిగిన ఘోర ప్రమాదం మర్చిపోలేకపోతున్నామని, ప్రాణాలతో బయటపడ్డామని కన్నీరు పెట్టుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ..... ఘోర రోడ్డు ప్రమాదం నాకెంతో బాధ కలిగించిందని, 19మంది ప్రాణాలు పోవడం జీర్ణించుకోలేపోతున్నానన్నారు. ప్రమాదం రోజున అందుబాటులో లేన్నందున రాలేకపోయానన్నారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని, వారి కుటుంబాలకు ఆ భగవంతుడు మనోధైర్యాన్ని ఇవ్వాలన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి కృషితో ఎన్‌జీటీతో కేసు వికెట్ అయిందన్నారు. తొందరలోనే రోడ్డు విస్తరణ పనులు పూర్తవుతాయన్నారు. గత పాలకుల నిర్లక్ష్యం వల్ల రోడ్డు విస్తరణ పనులు జరగలేక ఎంతో మంది ప్రాణాలు పోయయాని ఆవేధన వ్యక్తం చేశారు. బస్సు ప్రమాద విచారణకు తెలంగాణ ప్రభుత్వం ఆదేశించిందన్నారు. మృతుల కుటుంబాలకు రూ.5లక్షల ఎక్స్‌గ్రేషియా, క్షతగాత్రులకు రూ.2లక్షల ఆర్థిక సాయం ప్రకటించారన్నారు. ఆయన వెంట రాష్ట్ర అధికార ప్రతినిధి గౌరి సతీష్, మొయినాబాద్ మండల అధ్యక్షులు మాణెయ్య, చేవెళ్ల మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జూకన్నగారి శ్రీకాంత్‌రెడ్డి, మొయినాబాద్ వైస్ ప్రెసిడెంట్ రవీందర్‌రెడ్డి, నాయకులు సుశాంత్, కేబుల్ రాజు, కరణ్, గణేష్, బిక్షపతి, నిరజంన్‌గౌడ్, చిలుకూరు రాజు, ఆసుపత్రి సిబ్బంది వినోద్‌రెడ్డి, అనిల్ తదితరులు ఉన్నారు.

# బీఎన్ఆర్ చైర్మన్‌కు జన్మదిన శుభాకాంక్షల వెల్లువ...

### జన హృదయ నేత కోసం ప్రత్యేక పూజలు, అన్న దానాలు చేసిన నందివనపర్తి ప్రజలు



యాచారం, మేజర్ న్యూస్ (నవంబర్ 5): యాచారం మండలం కాంగ్రెస్ నాయకుడు, బి ఎన్ రెడ్డి ట్రస్ట్ చైర్మన్ బిలకంటి చంద్ర శేఖర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా బుధవారం నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రతి గ్రామంలో ఆయనను అభిమానించే ప్రజలు ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శేఖర్ రెడ్డికి సోషల్ మీడియా వేదికగా శుభాకాంక్షలు వెల్లువ వెల్లి విరిసింది. తన సొంత గ్రామమైన నందివనపర్తిలో ఆయన కోసం సిద్దేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేసి, వృద్ధాశ్రమం, అనాథ ఆశ్రమల్లో భోజన సదుపాయం ఏర్పాటు చేశారు. తదనంతరం నంది వనపర్తి ప్రజలు మాట్లాడుతూ...బి ఎన్ రెడ్డి ట్రస్ట్ ఏర్పాటు చేసి ఎంతో మందిని ఆదుకుంటూ, ఆపద అన్న వారికి అండగా నిలుస్తూ ఎంతో మంది హృదయాల్లో జనహృదయనేతగా తన పేరును చిరస్థాయిగా నిలుపుకుంటున్న గొప్ప మనసున్న నాయకుడు బిలకంటి చంద్ర శేఖర్ రెడ్డి అని కొనియాడుతూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పేద ప్రజల అభ్యున్నతి కోసం ప్రజాసేవ చేయడానికి రాజకీయాల్లోకి అడుగుపెట్టిన ఆయనకు ముమ్ముందు ఎన్నో పదవులు రావాలని, నిరంతరం ప్రజలకు సేవ చేయాలని, నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో ఉండాలని భగవంతున్ని ప్రార్థించినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ప్రత్యేకంగా జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ, ఆపదలో ఉన్న వారికి ఎల్లవేళలా సేవ చేస్తూ,దయా హృదయం కలిగిన చంద్రశేఖర్ రెడ్డి తమ పార్టీలో ఉండడం గొప్పగా భావిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొంగళ్ళ జోగి రెడ్డి, ముచ్చర్ల వెంకటరమణ, యంజాల అంజయ్య, బర్ల మల్లేష్ ముచ్చర్ల యాదగిరి,తెల్గమల్ల రవి బండి అలెగ్జాండర్ , జెనెగ వెంకటేష్ నూకం మహేందర్, పంది సుధాకర్, పంది మహేష్, మూలి విష్ణు,పెరుమండ్ల రమేష్, కాళ్ల గోవర్ధన్,యంజాల వినోద్ మూలి పవన్,నూకం సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గడ్డం ఎన్‌క్లేవ్‌లో రోడ్ల పనులకు శ్రీకారం

**- "మాజీ మేయర్ పారిజాత నరసింహారెడ్డి శాంక్షన్ చేసిన రోడ్ల పనులు ప్రారంభం" - "కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి, కమిషనర్ సరస్వతికి కృతజ్ఞతలు తెలిపిన ఏఐసీసీ కోఆర్డినేటర్ రాఘవేందర్ రెడ్డి"**

బాలాపూర్, మేజర్ న్యూస్ (నవంబర్ 05): మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 26వ డివిజన్లో అభివృద్ధి పనులు ఊపందుకున్నాయి. గడ్డం ఎంక్లేవ్ ఫేస్%–%2 కాలనీలోని రోడ్ నంబర్లు 1, 2, 3, 4 లకు రోడ్డు పనులు ప్రారంభమయ్యాయి. ఈ పనులు ప్రజా ప్రభుత్వం కాలంలో మాజీ మేయర్ చిగురింత పారిజాత నరసింహారెడ్డి శాంక్షన్ చేసినవిగా కాలనీ వాసులు తెలిపారు.

కాలనీ అభివృద్ధికి సహకరించిన మహేశ్వరం నియోజకవర్గ ఇన్‌చార్జి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి, మాజీ మేయర్ పారిజాత నరసింహారెడ్డి, మున్సిపల్ కమిషనర్ సరస్వతి లకు ఏఐసీసీ కోఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.కాలనీ ప్రజలు ఎదురుచూస్తున్న రోడ్ల పనులు మొదలవడం సంతోషకరం. అభివృద్ధి కొనసాగుతుందని ఆశిస్తున్నాం



అని రాఘవేందర్ రెడ్డి తెలిపారు.రోడ్లు బాగుపడక ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడుతుండగా, చివరకు పనులు ప్రారంభమవడంతో గడ్డం ఎంక్లేవ్ వాసులు సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు నర్సింహా గౌడ్, జనరల్ సెక్రటరీ వై. రాజు, ఉపాధ్యక్షులు లచ్చిరెడ్డి, కోశాధికారి నాగిరెడ్డి, సభ్యులు శ్రీనివాసులు, జంగారెడ్డి, శ్రీనన్న, సుమన్, మహిళా ప్రతినిధులు స్వరూప, జ్యోతి, పావని, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

## నల్ల చెరువులో గ్రామస్తుల ప్రత్యేక పూజలు



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (నవంబర్ 05) : గత వారం రోజులుగా ఒక రోజు తప్పించి ఒక రోజు కురుస్తున్న భారీ వర్షాలకు మండలంలోని చెరువులు కుంటలు నిండుగా నిండి జలకళను సంతరించుకొని అలుగులు పారుతున్నాయి. మంగళవారం సాయంత్ర కురిసిన భారీ వర్షానికి మండల పరిదిలోని చంద్రధన గ్రామ పంచాయతీలోని నల్లచెరువు పూర్తిగా నీటితో నిండి అలుగు పారింది. ఈ సందర్భంగా ఇందిరమ్మ కమిటి గ్రామ అధ్యాక్షులు ఏన్నేండ్ల రాజేందర్‌రెడ్డి కాంగ్రెస్ నాయకులతో కలిసి నల్ల చెరువుని సందర్శించి వారితో కలిసి గంగమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ నల్ల చెరువు నిండటంతో చంద్రధన గ్రామంతో పాటు రాంపూర్, జంగారెడ్డిపల్లి, గ్రామాలలో భూగర్భ జలాలు సంవృద్దిగా పెరిగి పంటలు బాగా దిగుబడి అందిస్తాయాని ఆయన ఆశాభవం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మత్స్య సహకార సంఘం అధ్యాక్షులు బక్కి యాదగిరి, రఘు, జంగయ్య, మోహన్‌రెడ్డి, సత్తయ్య, శ్రీరామకృష్ణయ్య, జంగయ్య, విష్ణ, చింటు, గ్రామస్తులు తదితరులు పాల్గోన్నారు.

## నవీన్ కుమార్‌యాదవ్‌కు మద్దతుగా కాంగ్రెస్ నాయకుల ఎన్నికల ప్రచారం





తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (నవంబర్ 05) : కల్వకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అదేశాల మేరకు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు శతబ్ది టౌన్ షిప్ అధినేత కాసు శ్రీనివాస్ రెడ్డి సహకారంతో తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల సందర్భంగా బుధవారం బూత్ నెంబర్ 224 వెంకటగిరి కాలనీ, యూసుఫ్ గూడలో డోర్ టూ డోర్ ప్రచారంలో భాగంగా ప్రభుత్వ పతకాలను ప్రజలకు వివరిస్తూ, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే నవీన్ కుమార్ యాదవ్‌కి ఓటు వేసి గెలిపించాలని కోరడం జరిగింది. ఈకార్యక్రమంలో దేవుని పడకల్ తాజామాజీ సర్పంచ్ కాడమోని శ్రీశైలం, పడకల్ మాజీ ఎంపీటీసీ జోగు రమేష్ , అంబటి బిక్షపతి, అంబటి శ్రీను, తుమ్మల కృష్ణ, రఘుపతి, జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మన్సుర్ రహమత్ ఖాన్, రమేష్, అక్బర్, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే హరీష్ రావుకు గోలి శ్రీనివాస్ రెడ్డి పరామర్శ



ఆమనగల్లు మేజర్ న్యూస్ (నవంబర్05) మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావును రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి బుధవారం పరామర్శించారు. హరీష్ రావు తండ్రి సత్యనారాయణ రావు ఇటీవల మృతిచెందగా హైదరాబాదులోని ఆయన నివాసంలో హరీష్ రావును కలిసి ఆయన తండ్రి చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. గోలి శ్రీనివాస్ రెడ్డి వెంట ఫుడ్ కమిషన్ సభ్యులు ఆనంద్, శారద, భారతి తదితరులు ఉన్నారు.

# దీపాల కాంతిలో భక్తి తరంగాలు

● కార్తీక పౌర్ణమి సందర్భంగా కీసరగుట్ట ,చీర్యాల ఆలయాలు కాంతులతో మెరిసిన భక్తి కేంద్రాలు ● భక్తి శ్రద్ధలతో కీసరగుట్టలో కార్తీక పౌర్ణమి వేడుకలు ● శివనామ స్మరణతో మారుమ్రోగిన ఆలయాలు ● దీపాల సముద్రంగా మారిన దేవస్థానాలు



స్వామి దర్శనంకై క్యూ లైన్లల్లో బారులు తీరిన భక్తులు





**కీసర, మేజర్ న్యూస్ (నవంబర్, 05):** కార్తీక పౌర్ణమి సందర్భంగా కీసరగుట్టలో భక్తి వాతావరణం ఉప్పొంగిపోయింది. పౌర్ణమి చంద్రుని కాంతితో మెరిసిపోయిన శ్రీ భవానీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం బుధవారం భక్తులతో కళకళలాడింది. తెల్లవారుజాము నుంచే కుటుంబ సమేతంగా వేలాదిమంది భక్తులు స్వామి దర్శనానికి తరలివచ్చి క్యూలైన్లలో బారులు తీరారు.

గర్భగుడిలో అర్చకులు స్వామివారికి విశేష పుష్పార్చనలు, పంచామృతాభిషేకాలు, అలంకరణలు నిర్వహించారు. స్వామి దర్శనం అనంతరం యాగశాల మండపం వద్ద భక్తులు కార్తీక దీపాలు వెలిగించి, శివలింగాల వద్ద పాలు, పెరుగు, తేనెతో అభిషేకాలు చేశారు. ఆలయ ప్రాంగణమంతా దీపాల కాంతితో మిన్నంటింది. అర్చకులు వివరిస్తూ – "కార్తీక పౌర్ణమి రోజున స్వామి దర్శనం చేసి దీపారాధన చేస్తే పాపాలు నశించి పుణ్యఫలాలు లభిస్తాయి. కుటుంబ శాంతి, ఐశ్వర్యం కలుగుతుంది" అని భక్తులకు వివరించారు.

### జ్వాలాతోరణం, మహాలింగ దీపోత్సవం కన్నుల పండువగా..

సాయంత్రం ఆరు గంటలకు ప్రారంభమైన జ్వాలాతోరణం, మహాలింగ దీపోత్సవం భక్తులను మంత్రముగ్ధుల్ని చేశాయి. వేదపండితుల మంత్రోచ్ఛారణల మధ్య అర్చకులు జ్వాలా దీపాలను వెలిగించగా, గుట్టంతా కాంతుల హారమై మెరిసిపోయింది. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ తటాకం నారాయణ శర్మ, ఈఓ కట్టా సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు. భక్తుల రద్దీ దృష్ట్యా కీసర సీఐ ఆంజనేయులు ఆధ్వర్యంలో పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. భక్తుల సౌకర్యార్థం ఆలయ అధికారులు త్రాగునీరు, ప్రసాదం, దీపార్చన సామాగ్రి తదితర ఏర్పాట్లు చేశారు.

### చీర్యాలలో సత్యనారాయణ వ్రతాల సందడి
### ... భక్తుల కొంగు బంగారంగా వెలసిన లక్ష్మీనృసింహస్వామి ఆలయం

ప్రసిద్ధ శ్రీ చీర్యాల లక్ష్మీనృసింహస్వామి దేవస్థానం లో కార్తీక పౌర్ణమి వేడుకలు భక్తి శ్రద్ధలతో సాగాయి. తెల్లవారుజాము నుంచే భక్తులు దేవాలయానికి తరలివచ్చి స్వామివారి దర్శనం పొందారు. అనంతరం ఆలయ మండపంలో నిర్వహించిన సత్యనారాయణ వ్రతాల్లో వందలాది మంది పాల్గొన్నారు. దేవస్థానం ఆధ్వర్యంలో వ్రతం చేసుకున్న వారికి పూజా సామాగ్రి అందజేశారు. అర్చకులు వ్రత ప్రాముఖ్యతను వివరించి – "కార్తీక పౌర్ణమి రోజున సత్యనారాయణ వ్రతం చేస్తే సుఖశాంతులు, ఆరోగ్యం, సంపద లభిస్తాయి" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణ, ధర్మకర్త శ్రీహరి గౌడ్ తదితరులు పాల్గొన్నారు. దీపాల కాంతిలో భక్తులు భక్తిగీతాలు ఆలపిస్తూ ఆధ్యాత్మిక ఆనందంలో మునిగిపోయారు.

### జ్వాలాతోరణం విశేషాలు:

ప్రతి ఏడాది కార్తీక పౌర్ణమి రోజున కీసరగుట్టలో జరిగే జ్వాలాతోరణం, మహాలింగ దీపోత్సవం ప్రధాన ఆకర్షణగా ఉంటుంది. వేదపండితుల మంత్రోచ్ఛారణలతో వెలిగే దీపాల సముద్రం కాంతుల తారకగా కనిపిస్తుంది. దీపారాధనలో పాల్గొనడం వల్ల అనంత పుణ్యఫలాలు లభిస్తాయని పురాణ విశ్వాసం. దీపాల కాంతిలో "ఓం నమశ్శివాయ" నినాదాలతో గుట్ట అంతా మారుమ్రోగుతుంది.



స్వామి వారి సేవలో మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి



రెండు వందలు ఇస్తే కానీ లింగానికి పూజ చేయనీయ పంతులు ? బయట లింగాలకు పూజ చేసుకోవాలి అంటే డబ్బులు కూడా ఇవ్వాళ అని హాశ్చర్యానికి గురవుతున్న భక్తులు.

### కార్తీక పౌర్ణమి పుణ్యప్రభావం:

కార్తీకమాసం భక్తి పండుగలలో అత్యంత పవిత్రమైనది. పౌర్ణమి రాత్రి దీపారాధన, సత్యనారాయణ వ్రతం చేయడం వల్ల పాపాలు నశించి పుణ్యఫలాలు లభిస్తాయి. ఈ రోజున శివ, విష్ణు ఆరాధన చేయడం వలన ఆరోగ్యం, ఐశ్వర్యం, సంతోష సమృద్ధి కలుగుతుందని శాస్త్రాలు చెబుతున్నాయి.





# వైభవంగా కార్తీక పౌర్ణమి దీపోత్సవం

● పాంబండపై కిటకిటలాడిన ఆలయాలు ● అత్యంత భక్తిశ్రద్ధలతో సాగిన దీపారాధన, వేల సంఖ్యలో పాల్గొన్న భక్తులు
● దీపోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న పరిగి సివిల్ కోర్ట్ జడ్జి శిల్ప శివకృష్ణ దంపతులు..



**కుల్కచర్ల, మేజర్ న్యూస్ (నవంబర్ 05)** కార్తీక పౌర్ణమి సందర్భంగా బుధవారం కార్తీకదీపోత్సవ వేడుకలు వైభవంగా జరిగాయి. కుల్కచర్ల మండల పరిధిలోని గ్రామాలలోని ఆలయాలతో పాటు శ్రీ పాంబండ రామలింగేశ్వర స్వామి ఆలయ సన్నిధిలో కార్తీకదీపోత్సవ వేడుకలతో ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. ఆలయాలన్నీ భక్తులతో కిటకిటలాడాయి. దీపారాధన ద్వారా మనలోని అజ్ఞానం, అహంకారం, ఆగ్రహం, స్వార్థం, అసూయ, ద్వేషం వంటి ప్రతికూల శక్తులన్నీ నశిస్తాయని ప్రజల నమ్మకంతో దీపారాధన చేయడం జరిగింది. కార్యక్రమంలో పరిగి సివిల్ జడ్జి శిల్ప శివ కృష్ణ దంపతులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. కార్యక్రమంలో పలు రాజకీయ పార్టీలు శ్రేణులు ముఖ్య నాయకులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



కార్తిక దీపోత్సవ వేడుకలో పాల్గొన్న పరిగి సివిల్ జడ్జ్ శిల్ప శివకృష్ణ దంపతులు

## భక్తిశ్రద్ధలతో గిరిప్రదక్షిణ...



**కుల్కచర్ల, మేజర్ న్యూస్ (నవంబర్ 05)**
కుల్కచర్ల మండల పరిధిలోని బండవెల్లికిచర్ల శ్రీ పాంబండ రామలింగేశ్వర స్వామి సన్నిధిలో కార్తీక పౌర్ణమి మహోత్సవ సందర్భంగా హిందూ ధర్మ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో గిరి ప్రదక్షణ వైభవంగా నిర్వహించారు. సందర్భంగా ఓం నమశ్శివాయ నామస్మరణతో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని గిరి ప్రదక్షణ చేశారు. ఈ ప్రత్యేక కార్యక్రమానికి పరిగి జూనియర్ సివిల్ జడ్జ్ శిల్పా ముఖ్యఅతులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల ముఖ్య అతిథులు రాజకీయ పార్టీ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




### బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో

# మ్యాచ్‌పాయింట్ హవా

మణికొండ, మేజర్ న్యూస్ (నవంబర్ 5): మణికొండ మున్సిపల్‌లోని మ్యాచ్ పాయింట్ అకాడమిలో శిక్ష ణ పోందిన ఆటగాల్లు అండర్ 13 ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో బాలికల సింగిల్స్ విభాగంలో అద్భుతమైన ఆటతీరుతో ఆదిక కృషికా డ్రాకు అర్హత సాధించింది. తుది పోరులో విశాఖ జిల్లాకు చెందిన ఉజ్వల రాణిపై 30–12 స్కోర్‌తో విజయం సాధించి మెయిన్ డ్రాలో చోటు దక్కించుకుంది. అలాగే బాలుర సింగిల్స్ విభాగంలో ఏడేళ్ల అధిక ధ్రువాన్ష్‌రెడ్డి మూడవ రౌండ్‌లో 30–27స్కోర్‌తో అద్భుతమైన ఆటతీరు ప్రద ర్శించి కొద్దిలో మెయిన్ డ్రా అవకాశాన్ని కోల్పోయాడు. ఈ సందర్భంగా మ్యాచ్‌పాయింట్ పౌండర్, చైర్మన్ వేణు ముప్పాల మాట్లాడుతూ చిన్న వయస్సులోనే మ్యాచ్‌పాయింట్‌లో శిక్షణ పోందిన ఇద్దరు అక్కా తమ్ముళ్లు కావడం విశేషం అని అన్నారు. వీరు ఇంకా ముమ్ముందు రాష్ట్ర, జాతీయ స్థాయిలో ఆడాలని ఆయన ఆకాంక్షించారు.



### తాండూరు– సంగారెడ్డి రోడ్ల బాగుచేయాలని ...

# రహదారిపై బుద్దారం గ్రామస్థుల బైఠాయింపు








పెద్దేముల్,మేజర్ న్యూస్ (నవంబర్ 04): తాండూరు–సంగారెడ్డి ప్రధాన రహదారిపై పడిన గుంతలను బాగుచేయాలని బుదవారం పెద్దేముల్ మండల బుద్దారం గ్రామస్థులు రోడెక్కారు.బుద్దారం గ్రామం వద్ద ప్రధార రోడ్డు పై బైఠాయించారు. ప్రభుత్వ తీరుపై మండి పడ్డారు. రెండేళ్ల నుండి తాండూరు–సంగారెడ్డి రహదారి గుంతలు పడి ప్రమాదంగా మారి, ప్రయాణికులు నానా ఇబ్బందులు పడుతున్న ప్రభుత్వం పట్టించుకోక పోవడం ఎంత వరకు న్యాయమని మండి పడ్డారు. కందనెల్లితండా నుండి కోటపల్లి వరకు ప్రధాన రహదారి అడుగడుగున గంతలు పడి ప్రయాణికులు ప్రమాదాలకు గురవుతున్నా కనీసం పాలకులు, అధికారులు పట్టించుకోక పోవడంతో ప్రయాణికులు రాత్రి సమయంలో ప్రమాదాలకు గురవుతు న్నారన్నారు. వర్షాకాలం సమయంలో గుంతల్లో నీరు చేరి ప్రమాదంగా మారుతున్నాయని మండి పడుతున్నారు. 15 కిలో మీటర్ల దురం ప్రయాణం చేయాలన్నా సుమారు గంట పైగ సమయం పడుతుందని , మా గోడు ఎవరికి చెప్పిన లాభం లేదని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికే రోడ్లు బాగులేక ప్రమాదాలు చోటుచేసుకోని ప్రాణాలు పోతున్నాయని గుర్తు చేశారు. గత ప్రభుతంలో కనీసం గుంతలనైన మరమ్మత్తులు చేసేదని, ఈ ప్రభుత్వం ప్రధాన రహదారిపై పడిన గుంతలను బాగుచేయక పోవడంతో ప్రాణాలు పోతున్నాయని అంటున్నారు. కనీసం ఆర్‌అండ్‌బీ అధికారులు కూడ పట్టించుకోవడం లేదని అంటున్నారు. ఇప్పటికైన ప్రభుత్వం వెంటనే స్పందించి తాండూరు–సంగారెడ్డి ప్రధాన రహదారిపై పడిన గుంతలను వెంటనే బాగుచేయాలని కోరుతున్నారు.

### చేవెళ్ల బస్సు ప్రమాదంలో మృతి చెందిన వారికి నివాళులర్పించిన డిప్యూటీ సీఎం



పరిగి. మేజర్ న్యూస్ (నవంబర్ 05). ఇటీవల చేవెళ్ల సమీపంలోని మీర్జాపూర్ దగ్గర ఆర్టీసీ బస్సు, టిప్పర్ ఢీకొని 19 మంది మృతి చెందిన ఘటనకు సంతాపం వ్యక్తం చేస్తూ బుధవారం పరిగిలో సభలో పాల్గొన్న డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క స్థానిక పరిగి ఎమ్మెల్యే డాక్టర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ , ఎస్పీ నారాయణరెడ్డి , అధికారులతో కలిసి సభలో రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బస్సు ప్రమాదం చాలా దురదృష్టకరమని ప్రమాదంలో కోల్పోయిన ప్రతి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకుంటుందని ఆయన పేర్కొన్నారు. ఇలాంటి ఘటనలు పురావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు చేపడుతుందని ఆయన తెలిపారు.

### కీసరగుట్టలో భద్రతా ఏర్పాట్లు పరిశీలించిన రాచకొండ సీపీ

#### కార్తీక పౌర్ణమి సందర్భంగా ఆలయ సందర్శన



కీసర,మేజర్ న్యూస్, (నవంబర్ 5):కార్తీక పౌర్ణమి సందర్భంగా భక్తుల రద్దీ దృష్ట్యా రాచకొండ పోలీసు కమిషనర్ జి. సుధీర్ బాబు, ఐపీఎస్ బుధవారం కీసరగుట్ట శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానంను సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ పరిసరాల్లో భద్రతా ఏర్పాట్లు, ట్రాఫిక్ నియంత్రణ చర్యలను సమీక్షించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ,.. భక్తుల సౌకర్యం, రద్దీ నియంత్రణకు తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మహిళలు, వృద్ధులు ఇబ్బందులు ఎదుర్కోకుండా భద్రతా సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. భక్తులు ప్రశాంత వాతావరణంలో పూజలు నిర్వహించుకునేలా అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని ఆయన సూచించారు.

ఈ సందర్భంగా ఆలయ ఈఓ సుధాకర్ రెడ్డి, ఆలయ చైర్మన్ నారాయణ శర్మ సీపీని కలిసి, భక్తుల రద్దీ, సౌకర్యాలపై చర్చించారు.

ఈ కార్యక్రమంలో కీసర సీఐ ఆర్కపల్లి ఆంజనేయులు, ఎస్ఐలు, ట్రాఫిక్ పోలీస్ అధికారులు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### దళారీ వ్యవస్థ నిర్మూలనకే కొనుగోలు కేంద్రాలు

#### ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి



మంచాల, మేజర్ న్యూస్ (నవంబర్ 05) : రైతులు పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పించడం, దళారుల వ్యవస్థ నిర్మూలన కోసం ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించినట్లు ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి తెలిపారు. బుధవారం మండల కేంద్రంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వరి ధాన్యానికి మద్దతు ఏ గ్రేడ్‌కు ధర రూ. 2389, కామన్ గ్రేడ్‌కు రూ. 2369 అందిస్తున్నామన్నారు. సన్న వడ్లు పండించే రైతులకు అదనంగా రూ.500 బోనస్ అందిస్తుందని తెలిపారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలోనే రైతులు ఎంతో మేలు చేకూరుతుందన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మెన్ హన్మంత్ రెడ్డి, ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ చైర్మెన్ గురునాథ్ రెడ్డి, ఏపీఎం శేఖర్, మండల సమాఖ్య అధ్యక్షురాలు లక్మలత, కాంగ్రెస్ నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ నరేందర్ రెడ్డి, సీసీలు, వివోఏలు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు పనులను ప్రారంభించాలి



మహేశ్వరం,మేజర్‌న్యూస్(నవంబరు 5): మహేశ్వరం మండలంలోని డబిల్ గూడ గ్రామ ప్రధాన రహదారి గుంతల మయమై గ్రామ ప్రజలు ఇబ్బంది పడుతున్న సందర్భంగా బిజెపి మహేశ్వరం మండల శాఖ ఆధ్వర్యంలో మండల ప్రధాన కార్యదర్శి బత్తుల ఉపేందర్ అధ్యక్షతన డబిల్ గూడ చౌరస్తాలో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... డబిల్ గూడ గ్రామం పై సబితా రెడ్డి పక్షవాత ధోరణితో వ్యవహరిస్తూ కావాలనే మా గ్రామ రోడ్డు పనిని అడ్డుకుందని తెలిపారు. కుండే వెంకటేష్ ... మాట్లాడుతూ అతి తొందరలో రోడ్డు పనులు ప్రారంభించక పోతే ఎమ్మెల్యే సబితా రెడ్డిని మహేశ్వరం మండలంలో ప్రతి చోట అడ్డుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ బుగ్గని శంకర్ , జిల్లా కార్యదర్శి యాదయ్య గౌడ్ , గిరిజన మూర్చ రాష్ట్ర నాయకుల దేశ్య నాయక్, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పోతర్ల సుదర్శన్ యాదవ్, మంత్రి ముత్యం , గోపాల్ , మండల ప్రధాన కార్యదర్శి శ్రావణ్, ఉపాధ్యక్షులు రూప్ సింగ్,కంది శ్రీను,బొమ్మ దేవేందర్, కాసాని ఆనంద్,బీజేవైఎం జిల్లా నాయకులు బొర్రా సాయిలు, భారత్, మాధవ్ బొర్రా మహేష్,ప్రకాష్, దేవేందర్ జనార్ధన వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పని తీరు భేష్...

- ప్రతి ఒక్కరికి అండగా ఉంటున్న బుయ్యని
- మార్కెట్ కమిటీ చెర్మన్ బాల్ రెడ్డి వెల్లడి



తాండూరు /తాండూరు రూరల్,మేజర్ న్యూస్ ( నవంబర్ 05): గత రెండు రోజుల క్రితం చేవెళ్ల దగ్గర జరిగిన బస్సు ప్రమాదంలో మరణించిన మృతుల కుటుంబాలకు బుధవారం నాడు తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి గారు 7 లక్షల రూపాయలు ప్రభుత్వం తరఫున చెక్కులు అందించడం హర్షించదగ్గ విషయం అని తాండూరు మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి పేర్కొన్నారు. ప్రమాదం జరిగిన గంటన్నరలోపే సంఘటన స్థలానికి చేరుకొని సహాయక చర్యల్లో పాల్గొని, క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించే విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సంబంధిత మంత్రులతో ఎప్పటికప్పుడు మాట్లాడుతూ బుయ్యని మనోహర్ రెడ్డి పనిచేయడం జరిగిందన్నారు.

అలాగే మృతుల కుటుంబాలకు ప్రభుత్వం తరఫున అందాల్సిన ఆర్థిక సాయం కేవలం రెండు రోజుల్లోనే చెక్కులను మంజూరు స్వయంగా ఎమ్మెల్యే సంబంధిత అధికారులు వారి ఇంటికి ఇవ్వడం కూడా హర్షించదగ్గ విషయం అన్నారు.ప్రమాదంలో ప్రాణాలు కోల్పోవడం చాలా బాధాకరం, ఆ తల్లిదండ్రుల బాధను మనం డబ్బు రూపంలో వెలకట్టలేము కానీ ప్రభుత్వం తరఫున వారికి అండగా ఉండాలని మనో రెడ్డి నిరంతరం కృషి చేశారని ఆయన పేర్కొన్నారు.అదేవిధంగా హాజీపూర్ లో తల్లిదండ్రులు కోల్పోయిన చిన్నారుల యోగక్షేమాలు చూసుకునే పూర్తి బాధ్యత, వారు చదువుకుంటే చదివించే బాధ్యత, వాళ్లకు ఇందిరమ్మ ఇల్లు కట్టించే విధంగా చూస్తానని ఎమ్మెల్యే గారు హామీ ఇవ్వడం కూడా ఆ చిన్నారులకు కొండంత ధైర్యాన్ని ఇచ్చిందన్నారు.

రాజకీయాలు పక్కనపెట్టి మానవత దృక్పథంతో ఒక్కసారి గతంలో కూడా ప్రమాదాలు జరిగాయి, రెండు రోజుల్లో మాత్రమే ఆర్థిక సహాయం అందించి ఆ కుటుంబానికి అండగా నిలబడ్డ రోజులు లేవు, ఈరోజు మనోహర్ రెడ్డి గారి పనితనంపై నియోజవర్గం మొత్తం హర్షించదగ్గదని తాండూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పట్లోళ్ళ బాల్ రెడ్డి గారు తెలిపారు.

# తాండూరు ఎమ్మెల్యే బుయ్యని పనితీరు పట్ల అభినందనల వెల్లువ

- బస్ ప్రమాదం సంఘటనలో వెంటనే స్పందించిన ఎమ్మెల్యే
- ప్రభుత్వసహాయం తోపాటు, అంత్యక్రియలకు సొంతగా డబ్బులు ఇచ్చి ఓదార్చిన ఎమ్మెల్యే.
- ఉమ్మడి జిల్లా డీసీసీబీ వైస్ చెర్మన్ రవి గౌడ్ వెల్లడి.



S.Ravi Goud

**తాండూరు, మేజర్ న్యూస్(నవంబర్ 05):** తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పనితీరు పట్ల ప్రతిఒక్కరు అభినందిస్తున్నారు అని ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డిసిసిబి వైస్ ఛైర్మెన్ రవి గౌడ్ పేర్కొన్నారు.గత మూడు రోజుల క్రితం చేవెళ్ల దగ్గర జరిగిన బసు ప్రమాదం సంఘటనలో వెనువెంటనే అక్కడికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారని ఆయన గుర్తుచేశారు.ఈ ప్రమాదంలో తాండూరు ప్రాంతానికి చెందిన 13 మంది మృతి చెందడం బాధాకరమని,ప్రభుత్వం కూడా వెంటనే స్పందించి అన్ని సహాయక చర్యలు చేపట్టిందని అందులో భాగంగానే ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ప్రత్యేక కృషి,శ్రద్ధ తీసుకొని మృతి చెందిన వారి ఇళ్ల వద్దకు వెళ్లి ఏడు లక్షల రూపాయల చొప్పున ఉన్న చెక్కులను అందజేశారని ఆయన తెలిపారు.అలాగే ముందుగానే అంత్యక్రియల నిమిత్తం సొంతంగా ఎమ్మెల్యే ఒక్కొక్కరికి పది వేల రూపాయలు ఇవ్వడం జరిగిందని రవి గౌడ్ పేర్కొన్నారు.తల్లిదండ్రులను కోల్పోయిన ఆజిపూర్ గ్రామానికి చెందిన ఇద్దరు అమ్మాయిలను చదివించే బాధ్యత తీసుకోవడం తోపాటు వారికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తానని చెప్పడం జరిగిందని ఆయన చెప్పారు.

ప్రభుత్వం తరఫున అందవలసిన ఆర్థిక సహాయం కేవలం రెండు రోజుల్లోనే చెక్కులను మంజూరు చేయించి స్వయంగా ఎమ్మెల్యే వారివారి ఇళ్ల వద్దకు వెళ్లి అందించడంతో ప్రతిఒక్కరు హర్షిస్తున్నారని రవి గౌడ్ పేర్కొన్నారు. అలాగే తాండూరు నుండి వికారాబాద్ వరకు గల ప్రధాన రోడ్డు పనులను మూడు నెలల్లో పూర్తి చేసే బాధ్యతను ఎమ్మెల్యే తీసుకున్నారని,దీంతో ప్రతిఒక్కరు అభినందిస్తున్నారని ఆయన అన్నారు.ఎమెల్యే మనోహర్ రెడ్డి ప్రతిఒక్కరికీ అండగా ఉంటూ ముందుకు సాగుతున్నారని రవిగౌడ్ పేర్కొన్నారు.

# అసంపూర్తిగా ఉన్న రోడ్డు పనులు వెంటనే పూర్తి చేయాలి....!!

## రోడ్ల దుస్థితిపై పోరాటానికి సిద్ధం
## సిపిఎం, బిఆర్ఎస్ టిడిపి కెవిపిఎస్

**యాలాల, మేజర్ న్యూస్(నవంబర్ 05) :** అసంపూర్తిగా ఉన్న రోడ్డు పనులను వెంటనే పూర్తి చేయాలని యాలాల మండల కేంద్రంలో అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో విలేకరుల సమావేశంలో ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ....

చేవెళ్ల దగ్గర జరిగిన ఘోర రోడ్డు ప్రమాదం చాలా బాధాకరం అభం శుభం తెలియని అమాయకుల ప్రాణాలను బలిగొన్న సంఘటన దీనికి ప్రధాన కారణం అస్తవ్యస్తమైన రహదారి అని తెలిసి మనం ప్రజాస్వామ్య వ్యవస్థలో ఉన్నామా అనే సందేహం కలుగుతుంది.బాధ్యులైన ప్రజాప్రతినిధుల అసమర్థత, అవినీతి,నిర్లక్ష్యం వల్ల ఇంతటి ప్రమాదం,కాదు కాదు ఇది ముమ్మాటికి వారు చేసిన హత్యాకాండగా భావించాలనీ అన్నారు.ఏది ఏమైనా మన తాండూర్ ప్రాంతానికి చెందిన 13 మంది చనిపోవడం దురదృష్టకరం,మనమందరం వారి కుటుంబాలకు అండగా వుండే అవసరం ఉందన్నారు.

ముఖ్యంగా యాలాల మండల పరిధిలోనీ లక్ష్మీనారాయణ పూర్ నుండి కొత్తూరు వరకు అసంపూర్తిగా ఉండడం మూలంగా ఆయా ప్రాంతాల ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదురుకోవడం జరిగింది అని అన్నారు.ఈ ప్రాంతాలను అత్యవసర సేవలు ప్రజలకు అందాలన్న,రవాణా చేయాలన్న రోడ్డు గుంతలా మాయంగా ఉండడం వల్ల ఇబ్బందులు అనేక ఇబ్బందులు పడడం జరిగింది అన్నారు.



ఆర్బిఓఎల్ ఫ్యాక్టరీ యొక్క భారీ వాహనాలు రావడం మూలంగా కూడా చిన్న చిన్న గుంతలు కూడ పెద్ద మరి రోడ్డు మొత్తం బురదగా మారడం జరుగుతుంది అన్నారు. ఇప్పటికైనా తాండూర్ ఎమ్మెల్యే స్పందించి అతి తొందరగా రోడ్డు పనులు వెంటనే పూర్తి చేసే విదంగా చర్యలు తీసుకోవాల,లేనిచో అఖిల పక్ష పార్టీలు, ప్రజా సంఘల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది అని ప్రభుత్వన్ని ఈ సందర్భంగా హెచ్చరించారు... ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు యు.బుగ్గప్ప, బిఆర్ఎస్ పార్టీ మండల సంయుక్త కార్యదర్శి లాలుముదిరాజ్, టీడీపీ మండల అధ్యక్షులు వెంకటయ్య గౌడ్, కేవీపీస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి. మల్కయ్య బిఆర్ఎస్ యువజన విభాగం మండల అధ్యక్షులు మేట్లి కృష్ణ,పి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో ప్రభుత్వ చౌక ధరల దుకాణాల డీలర్ల నియామకం ప్రారంభం...

- పారదర్శకంగా ఎంపిక
- కీసర ఆర్డీఓ వెంకట ఉపేందర్ రెడ్డి

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (నవంబర్, 05):**

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని కీసర రెవెన్యూ డివిజన్ పరిధిలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ చౌక ధరల దుకాణాలకు కొత్త డీలర్ల నియామక ప్రక్రియ ప్రారంభమైందని రెవెన్యూ డివిజనల్ అధికారి కంచర్ల వెంకట ఉపేందర్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నియామకాలు ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం పూర్తిగా పారదర్శకంగా నిర్వహించబడతాయని ఆయన స్పష్టం చేశారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల నవంబర్ 15వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు దరఖాస్తులు సమర్పించవచ్చని తెలిపారు. దరఖాస్తు రుసుము రూ.250గా నిర్ణయించబడింది. దరఖాస్తులు కీసర రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంలో సమర్పించాల్సి ఉంటుందని సూచించారు.

కీసర డివిజన్ పరిధిలో మొత్తం 15 చౌక ధరల దుకాణాల ఖాళీలు ఉన్నాయని ఆర్డీఓ వెంకట ఉపేందర్ రెడ్డి వివరించారు.వీటిలో మేడ్చల్ మండలంలో పూడూర్-1, శ్రీరంగవరం, సుతరిగూడ గ్రామాలకు వరుసగా బీసీ-A, బీసీ-A, ఎస్టీ (మహిళ) రిజర్వేషన్లు కేటాయించారు. కీసర మండలంలోని దమ్మాయిగూడ (జర్నలిస్టు కాలనీ, వి.ఆర్.ఆర్ కాలనీ, ఇందిరమ్మ కాలనీ) ప్రాంతానికి క్రీడా వర్గం, వాయుశక్తి కాలనీ, అయ్యప్ప కాలనీ, సిద్దార్థ కాలనీ ప్రాంతానికి బీసీA (మహిళ), రాజ్‌సుఖ్ నగర్, ఈస్ట్ గాంధీనగర్, శ్రీనివాస్ నగర్ కాలనీ ప్రాంతానికి ఓసీ (జనరల్), అహ్మద్‌గూడ ఆర్జీకే కాలనీకి ఎస్సీ (మహిళ), రాంపల్లి గ్రామానికి క్రీడా వర్గం రిజర్వేషన్లు కేటాయించారు. ఘట్‌కేసర్ మండలంలో ఘట్‌కేసర్-1కు బీసీ-B (మహిళ), ప్రతాప్‌సింగారానికి బీసీ-D కేటాయించగా, మేడిపల్లి మండలంలోని బోడుప్పల్ మారుతీనగర్ కాలనీ (హనుమాన్ దేవాలయం దగ్గర)కి ఓసీ (జనరల్), ఈస్ట్ బాలాజీ హిల్స్ (అయ్యప్పస్వామి దేవాలయం దగ్గర)కు ఎస్సీ, అంబేద్కర్ నగర్ కాలనీ (అయ్యప్ప బస్తీ దవాఖాన దగ్గర)కు ఎస్టీ రిజర్వేషన్ కేటాయించారు. కాప్రా మండలంలోని జవహర్ నగర్ 2BHK కాలనీ, వికలాంగుల కాలనీ, ఫేజ్-3 ప్రాంతానికి బీసీ-E, శామీర్‌పేట మండలం తూంకుంట గ్రామానికి బీసీA (మహిళ) రిజర్వేషన్ కేటాయించబడిందని వెల్లడించారు. డీలర్‌గా దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు తానే స్వయంగా దుకాణం నడపాలి, బినామీ పద్ధతులు అనుమతించబడవని ఆర్డీఓ హెచ్చరించారు. అభ్యర్థి మంచి నడవడిక కలిగి ఉండాలి. క్రిమినల్ కేసులు లేకుండా ఆరోగ్యంగా ఉండాలి. కనీసం పదవ తరగతి ఉత్తీర్ణుడు అయి ఉండాలి. వయసు



కీసర ఆర్డీఓ కె. వెంకట ఉపేందర్ రెడ్డి



చౌక ధరల దుకాణం ఫైల్ ఫొటో

18 సంవత్సరాలు పైగా, 40 సంవత్సరాలు లోపు ఉండాలి. ఆయా గ్రామం లేదా వార్డు పరిధిలో నివసించి ఉండడం తప్పనిసరి అని స్పష్టం చేశారు. డీలర్ల ఎంపిక కోసం 80 మార్కుల వ్రాతపరీక్ష నిర్వహించబడుతుందని, కనీసం 32 మార్కులు సాధించిన అభ్యర్థులను 1:5 నిష్పత్తిలో ఇంటర్వ్యూకు పిలుస్తారని తెలిపారు. ఇంటర్వ్యూకు 20 మార్కులు కేటాయించి, వ్రాతపరీక్ష మరియు ఇంటర్వ్యూ కలిపి అత్యధిక మార్కులు సాధించిన వారిని తుది ఎంపిక చేస్తారని వివరించారు. నడవడిక, రికార్డుల పరిశీలన అనంతరం నియామకాలు చేపడతామని తెలిపారు. ప్రజా పంపిణీ వ్యవస్థలో పనిచేస్తున్న అధికారుల బంధువులు, గ్రామ సర్పంచ్‌లు, ఎంపీటీసీ, జడ్పీటీసీ సభ్యులు, మున్సిపల్ చైర్మన్లు, కౌన్సిలర్లు లేదా ప్రభుత్వ లాభదాయక పదవిలో ఉన్నవారు దరఖాస్తు చేయరాదని ఆయన హెచ్చరించారు. రాజకీయ సిఫారసులు తెచ్చుకున్నవారు కూడా అనర్హులని తెలిపారు. నియామకం పొందిన వారు జిల్లా మేనేజర్, తెలంగాణ రాష్ట్ర నిత్యవసర సరుకుల సంస్థ పేరిట గ్రామీణ ప్రాంతం వారు రూ.5,000, పట్టణ ప్రాంతం వారు రూ.7,500 డిమాండ్ డ్రాఫ్ట్ రూపంలో ఐదు రోజుల్లో సెక్యూరిటీ డిపాజిట్ చెల్లించాల్సి ఉంటుందని ఆర్డీఓ వెంకట ఉపేందర్ రెడ్డి వివరించారు.

చౌక ధరల డీలర్ల భర్తీ ప్రకటనను తహసీల్దార్, పురపాలక మరియు నగరపాలక కార్యాలయాల నోటీసు బోర్డుల్లో ఉంచినట్లు ఆయన తెలిపారు. ఈ నియామకాలు “తెలంగాణ రాష్ట్ర పంపిణీ వ్యవస్థ నియంత్రణ ఉత్తర్వులు-2016” మరియు ప్రభుత్వ ఉత్తర్వు నంబరు 20 (తేది 6 సెప్టెంబర్ 2018) ప్రకారం అమలులో ఉంటాయని వివరించారు.“ప్రభుత్వ ఆదేశాల ప్రకారం పూర్తిగా పారదర్శకంగా, స్థానిక అర్హులకే ప్రాధాన్యత ఇస్తూ నియామకాలు చేపడతాం. రాజకీయ సిఫారసులు లేదా బినామీ పద్ధతులు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించం” అని ఆర్డీఓ వెంకట ఉపేందర్ రెడ్డి స్పష్టం చేశారు.

# శ్రీ హరి హర క్షేత్రంలో ఎంపీ ఈటల

కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :కార్తీక్ పౌర్ణమిని పురస్కరించుకొని మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ , బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చంపపేట్ డివిజన్ కార్పొరేటర్ వంగ మధుసూదన్ రెడ్డి కర్మన్ ఘాట్ హనుమాన్ దేవాలయం మరియు శ్రీ హరి హర క్షేత్ర అయ్యప్ప స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అర్చకులు స్వామి వారి తీర్థ, ప్రసాదాలు అందజేసి, ఆశీర్వచనాలు అందజేశారు.ఈ సందర్భంగా ఈటెల మాట్లాడుతూ కార్తీక మాసంలో వచ్చే పౌర్ణమి పరమ పవిత్రమైన రోజు ఈ కార్తీక పౌర్ణమి అని.. ప్రజలందరి జీవితాల్లో సరికొత్త వెలుగులు నింపాలని, శ్రీ ఆంజనేయ అయ్యప్ప ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని కోరుకుంటూ కార్తీక పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి చంపపేట్ డివిజన్ అధ్యక్షుడు పో రెడ్డి రవీందర్ రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు లింగాల దశరథ్ గౌడ్, ఢిల్లీ వెంకటేష్, ఆలయ కమిటీ చైర్మన్ ఈదులకంటి సత్యనారాయణ రెడ్డి, ఆలయ ఈ.వో లావణ్య మరియు తదితరులు పాల్గొన్నారు.

# సబితా ఇంద్రారెడ్డి అవగాహన లోపం వల్లే నీట మునిగిన మోడల్ స్కూల్

### చెరువులు,కాలువలు మాయం అవుతున్న పట్టించుకోని ఎమ్మెల్యే, ప్రభుత్వ అధికారులు : అందెల శ్రీరాములు యాదవ్



మహేశ్వరం, మేజర్‌న్యూస్ (నవంబరు 5): మండల కేంద్రంలోమొన్న కురిసినటువంటి భారీ వర్షాలకు రామచంద్ర గూడెం లోని చెరువుకు గండిపడడంతో గ్రామంలోకి నీరు భారీగా పోటెత్తడం ఇళ్లలోకి నీరు చేరి భయాందోళనకు గురయ్యారు. అలాగే కస్తూర్బా బాలికల పాఠశాల, మోడల్ స్కూల్ అగ్నిమాపక కేంద్రం లోకి వరద ముంచెత్తింది..విషయం తెలుసుకున్న రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాము అట్టి స్థలాలకు చేరుకొని స్థానిక బిజెపి నాయకులతో కలిసి సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ.. కేవలం సబితా ఇంద్రారెడ్డి అవగాహన లోపం వల్లే ఈరోజు ఈ దుస్థితి నెలకొందన్నారు . మహేశ్వరంలో అనేక చెరువులు, కుంటలు, కాలువలు మాయమవుతున్న తాను పట్టించుకోవడంలేదని తన హయాంలోనే మోడల్ స్కూల్ గాని, కస్తూర్బా పాఠశాల గాని, అగ్నిమాపక కేంద్రం గాని నిర్మించారని కనీసం ఇరిగేషన్ అధికారులతో సమీక్ష నిర్వహించకుండా ఇట్టి స్థలాలలో ఈ నిర్మాణాలు పూర్తి చేశారని గుర్తు చేశారు. ప్రైవేట్ కంపెనీలకు ఎత్తు స్థలాలు కేటాయించి నిరుపేదలు చదువుకునే పాఠశాలలకు లోతట్టు ప్రాంతాలలో భూమిని కేటాయించడం, నిర్మాణం చేపట్టడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే హైడ్రా అధికారులు కూడా గ్రామాలలో పర్యటించి అన్యాక్రాంతం అవుతున్న చెరువులను, కాలువలను గుర్తించి ఇక్కడి ప్రజలకు మునుముందు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కుండే వెంకటేష్, జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంపీటీసీ సభ్యులు పోతర్ల సుదర్శన్ యాదవ్, జిల్లా బిజెపి కార్యదర్శి యాదయ్య గౌడ్, మండల బిజెపి ప్రధాన కార్యదర్శి వనంపల్లి శ్రవణ్, ఉపాధ్యక్షులు చెన్నా రెడ్డి, నరసింహ, మండల కార్యదర్శి దేవేందర్, మాజీ ప్రజాప్రతినిధులు సురేష్, శ్రీరాములు యాదవ్, రఘువీర్, జాపాల సుధాకర్, బీజేవైఎం నాయకులు దేవేందర్, కాకి పరమేష్, పాండు నాయక్, గణేష్ నాయక్, వెంకటేష్ నాయక్, శ్రీకాంత్ నాయక్, నరేష్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాల అభివృద్ధి సాధ్యం : ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి





ఆమనగల్లు మేజర్ న్యూస్ (నవంబర్05) కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ, షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి బుధవారం జూబ్లీ హిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని డివిజన్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కు మద్దతుగా విస్తృత ప్రచారం నిర్వహించారు. డివిజన్ లోని ప్రతి ఇంటికి తిరుగుతూ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలిపించాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాల ను వివరిస్తూ ఓట్లును అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ప్రజా ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలిచి పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ను భారీ మెజార్టీ తో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టి పి సి సి సభ్యుడు శ్రీనివాస్ గౌడ్, మంగ్లీ రాములు,గూడూరు శ్రీనివాస్ రెడ్డి, గుర్రం కేశవులు, డేవిడ్, జోగు రమేష్, సాయి రెడ్డి, శ్రీను నాయక్, గాజుల రమేష్, పద్య నాయక్, శ్రీధర్ నాయక్, ప్రసాద్ నియోజకవర్గంలోని వివిధ మండలాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## హనుమాన్ దేవాలయానికి వెళ్తానని చెప్పి వెళ్లిన వ్యక్తి అదృశ్యం

### " మీర్‌పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఘటన"



బాలాపూర్, మేజర్ న్యూస్ (నవంబర్ 05): హనుమాన్ దేవాలయానికి వెళ్తానని చెప్పి ఇంటి నుండి బయలుదేరిన వ్యక్తి ఆచూకీ లేకుండా పోయిన ఘటన మీర్‌పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. మీర్ పేట్ సీఐ తోపాటు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పగడాల కృష్ణ (49) తండ్రి పగడాల రుక్కయ్య, వృత్తి: బార్బర్, కులం: నాయి బ్రాహ్మణ్, ప్లాట్ నం.115, ఎస్‌వైఆర్ కాలనీ, అల్మాస్‌గూడ చెందిన వ్యక్తి, నవంబర్ 2న ఉదయం సుమారు 6.30 గంటల సమయంలో హనుమాన్ దేవాలయానికి వెళ్తున్నాను అని ఇంటి నుండి వెళ్లి తిరిగి రాలేదనీ,ఆయన భార్య పగడాల మమత ఇచ్చిన ఫిర్యాదు మేరకు వెల్లడించారు.ఈ విషయమై నవంబర్ 4న మీర్‌పేట్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేశారు. ఉప నిరీక్షకులు చి. శ్రీనివాస్‌రావు దర్యాప్తు చేపట్టారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం, పగడాల కృష్ణ గురించి ఎవరైనా సమాచారం తెలిసిన వారు వెంటనే మీర్‌పేట్ పోలీస్ స్టేషన్ కు తెలియజేయాలని లేదా 87125 78796, 87126 62303 నంబర్లకు సంప్రదించవచ్చని విజ్ఞప్తి చేశారు.

## కాశీబుగ్గ శివాలయంలో భక్తులతో కిటకిటలాడింది





బాలాపూర్, మేజర్ న్యూస్ (నవంబర్ 05): కార్తీక పౌర్ణమి సందర్భంగా బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని శ్రీ కాశీబుగ్గ శ్రీశ్రీ శివశంకర స్వామి దేవాలయం భక్తులతో కిటకిటలాడింది. ఉదయం నాలుగు గంటల నుంచే ఆలయ ద్వారం భక్తులకు తెరుచుకుంది. ఆ సమయానికే కుటుంబసభ్యులతో కలిసి భక్తులు బహుళ సంఖ్యలో చేరి దీపారాధనల్లో పాల్గొన్నారు. శివునికి అభిషేకాలు, పాలు, తేనె, బెల్లం, గంగాజలంతో అభిషేకం చేసి, దీపాలు వెలిగించి హర హర మహాదేవ్ నినాదాలతో ఆలయ ప్రాంగణం మార్మోగింది. ఆలయ ప్రాంగణంలోని పాత వటవృక్షం కింద దీపాలు వెలిగించిన మహిళలు భక్తిశ్రద్ధలతో పూజలు జరిపారు. పూజా కార్యక్రమాలు ఉదయం 4 గంటల నుంచి 11 గంటల వరకు సాగగా, చిన్నారుల నుంచి పెద్దల వరకు అందరూ పాల్గొని భక్తిమయ వాతావరణాన్ని నెలకొల్పారు.ప్రతి సంవత్సరం కంటే ఈసారి ఎక్కువ మంది వచ్చారు. దీపారాధనల్లో పాల్గొనడం పుణ్యఫలప్రదమని భావిస్తున్నాం, అని ఆలయ నిర్వాహకులు తెలిపారు.

## ఫీజు రియింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్స్‌ను విడుదల చేయాలి

### –బీజేపీ మున్సిపాలిటీ అధ్యక్షులు అనంత్‌రెడ్డి



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (నవంబర్ 5): పెండింగ్‌లో ఉన్న ఫీజు రియింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్స్‌ను వెంటనే విడుదల చేయాలని చేవెళ్ల బీజేపీ మున్సిపాలిటీ అధ్యక్షులు అత్తెల్లి అనంత్‌రెడ్డి అన్నారు.బుధవారం చేవెళ్ల పట్టణ కేంద్రంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ....రాష్ట్రంలోని ప్రైవేట్ కళాశాలలకు రూ.9కోట్ల ఫీజు రియింబర్స్‌మెంట్ బకాయిలు ఉన్నప్పటికి ప్రభుత్వం స్పందించడం లేదని, విద్యాశాఖ మంత్రి ఎవరో కూడా తెలియని పరిస్థితి ఉందన్నారు. పేద విద్యార్థులపై భారం పెరుగుతుందని, వైఎస్సార్ ప్రారంభించిన పథకానికి బకాయిలు ఇవ్వకపోవడం చాలా విచారకరమన్నారు. ప్రైవేట్ కళాశాలలు పేద విద్యార్థులకు విద్య, నిరుద్యోగులకు ఉపాధి ఇస్తున్నాయని, కానీ ప్రభుత్వం బకాయిలు ఇవ్వకపోవడంతో యాజమాన్యాలు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మండిపడ్డారు. ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకుని స్కాలర్‌షిప్‌లు, ఫీజు రియింబర్స్‌మెంట్ సకాలంలో ఇవ్వాలని, లేకపోతే విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదంలో పడుతుందన్నారు. ప్రైవేట్ కళాశాలలను ఆదుకోవడం ప్రభుత్వ బాధ్యత అని తెలిపారు. ఫీజు బకాయిలు చేయని యెడల విద్యార్థులతో కలిసి ఎమ్మెల్యేలని అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో నాయకులు రఘునాథ్‌రెడ్డి, అభిషేక్‌రెడ్డి, జయసింహారెడ్డి, గణేష్ తదితరులు ఉన్నారు.

## సిఐటియు నుండి పెంటయ్య సస్పెన్షన్




ఆమనగల్లు, మేజర్ న్యూస్ (నవంబర్ 05)సిఐటియు, ప్రజా సంఘానికి గత కొన్ని నెలలుగా పని చేస్తున్న జిల్లెల్ల పెంటయ్య ను పార్టీ నుండి సస్పెండ్ చేస్తున్నట్లు సిపిఎం ఆమనగల్లు ఏరియా కన్వీనర్ పిప్పళ్ళ శివశంకర్ ప్రకటించారు. బుధవారం ఆమనగల్లు లో నిర్వహించిన కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్టీ ప్రణాళిక పని పద్ధతులకు, నియమ నిబంధనకు వ్యతిరేకంగా పనిచేస్తూ పార్టీకి నష్టం చేపట్టడంతో ఆయనను సస్పెండ్ చేస్తూ సభ్యత్వం రద్దు చేస్తున్నట్లు చెప్పారు. కమిటీ సభ్యుల తీర్మానం మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన వివరించారు. సమావేశంలో సభ్యులు పట్నం నరసింహ, శివగల్ల రమేష్, మీసాల హంసమ్మ, తోగిరి పోచయ్య, గుమ్మడి కురుమయ్య పాల్గొన్నారు.

## క్రీడలతో మానసిక ఉల్లాసం : సంఘ సేవకుడు పాపిశెట్టి రాము



ఆమనగల్లు మేజర్ న్యూస్ (నవంబర్ 05) : క్రీడలతో మానసిక ఉల్లాసం లభిస్తుందని సంఘ సేవకుడు ,ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నాయకుడు పాపిశెట్టి రాము అన్నారు. బుధవారం నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి పట్టణంలో గత పది రోజులుగా కోకో పోటీల శిక్షణా శిబిరం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా కొకో పోటీలకు ముఖ్య అతిథిగా పాపిశెట్టి రాము హాజరై క్రీడాకారులకు సూచనలు సలహాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మహబూబ్ నగర్ జిల్లా కోశాధికారి మధు కుమార్, నిర్వాహకులు గోకమల్ల రాజు, పీటీ లు పురంచందు, ప్రకాష్, జగన్, సీనియర్ క్రీడాకారులు బాలరాజ్, శ్రీశైలం, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

వికారాబాద్ మున్సిపల్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగ కార్మికులకు

# 2 ఏండ్ల పెండింగ్ సరుకులు ఇవ్వాలి

- తెలంగాణ మున్సిపల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు వికారాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ ఆఫీస్ ముందు నిరసన




**వికారాబాద్, మేజర్ న్యూస్ (నవంబర్ 05):** వికారాబాద్ మున్సిపల్ యూనియన్ సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు శంకర్ నాయక్ అధ్యక్షతన మున్సిపల్ ఆఫీస్ ముందు నిరసన ధర్నా చేశారు. అనంతరం యూనియన్ జిల్లా అధ్యక్షులు ఆర్ మహిపాల్ పాల్గొని మాట్లాడుతూ... గత 2 ఏండ్లుగా మున్సిపల్ కార్మికులకు రావాల్సిన యూనిఫాంలు సబ్బులు నూనెలు బూట్లు బ్లూజులు వనకాలం చలికాలం జెర్కిన్లు జాకెట్లు ఇవ్వలేదన్నారు. పెండింగ్ పిఎఫ్ డబ్బులు 2011నుండి 2015 వరకు రావలసి ఉంది నేటికి ఇవ్వలేదని తెలిపారు. సమాన పనికి సమన వేతనాలు ఇవ్వడం లేదని పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనాలు 26వేలు అమలు చేయడం లేదని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టి కనీస వేతనాలు అమలు చెయ్యాలన్నారు. జిల్లా అధికారులు రెగ్యులర్ వేతనాలు ఇచ్చేందుకు చర్యలు చేపట్టాలని ప్రభుత్వనికి జిల్లా యూనియన్ సీఐటీయూ గా డిమాండ్ చేశారు. లేనిచో ఆందోళనలు నిరసనలు చేపడతామని ప్రభుత్వనికి హెచ్చరిస్తున్నాము. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా నాయకులు జంగమ్మ లక్ష్మమ్మ సామేలు, జనార్దన్, బాలయ్య, బిచయ్య, రాములు, యాదయ్య, శేఖర్, నరేష్, బాలయ్య, వెంకటయా, కృష్ణ నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

మొదటి జన్మదిన వేడుకల్లో పాల్గొన్న

## మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి




దోమ, మేజర్ న్యూస్ (నవంబర్ 05): దోమ మండల పరిధిలో ని తిమ్మాయిపల్లి రోడ్ ఎస్.జీ గార్డెన్స్ లో పాలేపల్లి గ్రామ మాజీ సర్పంచ్ యశోద తిరుపతయ్య సాగర్ మనువడు విలోక్ మొదటి జన్మదిన వేడుకల్లో పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి పాల్గొని కుమారుడినీ ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ నాగిరెడ్డి,మాజీ మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు కే. రాజిరెడ్డి,మాజీ వైస్ ఎంపిపి మల్లేషం, కో అప్షన్ సభ్యులు ఖాజాపాషా,పరిగి మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సురేందర్,పరిగి మండల అధ్యక్షులు ఆంజనేయులు, నాయకులు లక్ష్మయ్య, సంతోష్, రాజేందర్,వెంకటయ్య,ఆంజనేయులు, వెంకటయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కార్తీక పౌర్ణమి వైభవం

**మేడ్చల్ ఉమ్మడి మండలంలోని శివాలయాలు భక్తులతో కిటకిటలాడిన దృశ్యం**



**మేడ్చల్, మేజర్ న్యూస్, (నవంబర్ 5):**కార్తీక పౌర్ణమి సందర్భంగా మేడ్చల్ ఉమ్మడి మండలం పరిధి లోని అన్ని గ్రామాల్లో ని శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. తెల్లవారు జాము నుంచే భక్తులు స్నానదానాలు పూర్తి చేసుకుని కుటుంబ సమేతంగా ఆలయాలకు తరలివచ్చారు.ప్రత్యేకంగా ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధిలోని నూతనకల్ గ్రామపంచాయతీ శివాలయం వద్ద భక్తుల రద్దీ ఎక్కువగా కనిపించింది. భక్తులు హరహర శంభో, ఓం నమః శివాయ అంటూ జపాలు చేస్తూ పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మహిళ లు పెద్ద సంఖ్యలో పాల్గొని శివాలయ ప్రాంగణాల్లో కార్తీక దీపాలు వెలిగించారు. ప్రతి ఆలయం పూలతో, పత్రాలతో, దీపాలతో అలంకరించబడగా, గ్రామ వీధులన్నీ కాంతులతో మిణుగురులా మెరిసిపోయాయి.

## ఎమ్మార్పీఎస్ వికారాబాద్ హడహాగ్ కమిటీ అధ్యక్షునిగా ఎర్ర అమర్ నాథ్




వికారాబాద్, మేజర్‌న్యూస్ (నవంబర్ 05): ఎమ్మార్పీఎస్ ను సంస్థాగతంగా మరింత బలపరచుటకు నూతన నిర్మాణం దృష్టిలో పెట్టుకొని బుధవారం స్థానిక వికారాబాద్ జిల్లా కేంద్రంలో క్లబ్ ఫంక్షన్ హాల్‌లో నూతన కమిటీని నియమించారు. అందులో మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా అధ్యక్షులు పి ఆనంద్ మాదిగ వికారాబాద్ మండల కమిటీని వేసి అధ్యక్షునిగా ఎర్ర అమర్నాథ్, మరియు కోయించార్జిలుగా ఎం ప్రకాష్, పి నవీన్, సి పరమేష్, జి రమేష్, పి రాకేష్ మరియు పి పరమేశ్ ను సలహాదారునిగా నియమించారు.

## చెట్టుకు ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్య

కొడంగల్, మేజర్ న్యూస్ (నవంబరు 5): చెట్టుకు ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన బుధవారం కొడంగల్‌లో జరిగింది. ఎస్సై-2 సత్యనారాయణరాజు తెలిపిన వివరాల మేరకు.. నారాయణపేట జిల్లా రెనివట్ల గ్రామానికి చెందిన మల్లప్ప (45) భార్య గోవిందమ్మతో కలిసి హైదరాబాద్‌లో కూలీ పనులతో జీవనం కొనసాగిస్తున్నాడు. బుధవారం హైదరాబాద్ నుంచి కొడంగల్‌కు వచ్చిన మల్లప్ప వర్ష కాలనీ పార్కు సమీపంలోని ఓ చెట్టుకు ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ సంఘటనపై భార్య గోవిందమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై-2 సత్యనారాయణరాజు తెలిపారు.



## సర్వ పాప హారం.. జ్వాలా తోరణం

**ఉద్దెమర్రి విష్ణు శివాలయంలో వైభవంగా జ్వాలా తోరణం**



**శామీర్ పేట, మేజర్ న్యూస్ (నవంబర్ 05):** కార్తీక మాసంలో అత్యంత ముఖ్యమైన జ్వాలా తోరణం ఉద్దెమర్రి విష్ణు శివాలయంలో భక్తజన సందోహంలో బుధవారం రాత్రి ఘనంగా నిర్వహించారు.కార్తీక పౌర్ణమి సందర్భంగా ఆలయ ప్రాకారం నిండుగా దీపాలను వెలిగించారు. ఆలయ పరిసరాలలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన నెయ్యి దీప దండెం వద్ద వేదపండితులు పూజలు చేశారు. అనంతరం భక్తులచే జ్వాలాతోరణాన్ని ముట్టించారు. భక్తులు జ్వాలాతోరణం కింద నుంచి మూడు పర్యాయాలు అటు నుంచి ఇటు, ఇటు నుంచి అటు తిరిగారు. కార్తీక పౌర్ణమిని పురస్కరించుకుని జరిగే జ్వాలాతోరణానికి విశిష్ట ప్రాధాన్యత ఉందని వేదపండితులు వివరించారు. కార్తీక మాసంలో నిర్వహించే జ్వాలాతోరణం కింద నుంచి వెళ్లే భక్తులకు సకల పాపాలు హరించునని వివరించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ ఆడెపు ఉమా మహేశ్వరీ, ధర్మకర్తలు బూడిద రవీందర్ గౌడ్, సామల రాజిరెడ్డి, మూడుచింతలపల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోసకాయల వెంకటేష్,అసిస్టెంట్ ఎక్సయిజ్ సూపరిండెంట్ మల్కాజిగిరి ముకుంద రెడ్డి,సికింద్రాబాద్ పట్టణ ఆర్యవైశ్య మహిళా అధ్యక్షులు రుమల పద్మ నరేష్ కుమార్,శ్రీధర్ చారి, శంకర్, గోపిరెడ్డి, నర్సింలు, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బైకును తప్పించబోయి ఆటో బోల్తా...

- యువకుడి మృతి, మరో యువకుడి పరిస్థితి విషమం
- తాండూరు మండలం చంద్రవంచ గేటు వద్ద ప్రమాదం



**తాండూరు రూరల్, మేజర్ న్యూస్ (నవంబర్ 05):** ఎదురుగా వస్తున్న బైకును తప్పించబోయి ఆటో బొల్తా కొట్టింది. ఈ ప్రమాదంలో ఓ యువకుడు మృతి చెందగా.. మరో యువకుడి పరిస్థితి విషమంగా మారింది. ఈ సంఘటన తాండూరు మండలం చంద్రవంచ గేటు సమీపంలో బుధవారం సాయంత్రం చోటు చేసుకుంది.గ్రామస్తులు, బాధితులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. చంద్రవంచ గ్రామానికి చెందిన ఆటోలో చింతలకాడి దత్తు, చింతలకాడి జగదీష్, చెలక జగదీష్, కుమ్మరి కాలేషులు తాండూరుకు వెళ్లి తిరిగి గ్రామానికి వస్తున్నారు.

చంద్రవంచ గేటు సమీపంలోని ఆంజనేయ స్వామి దేవాలయం వద్దకు రాగానే కరణ్ కోట్ వైపు నుంచి వస్తున్న పల్సర్ బైకును తప్పించబోయి ఆటో బొల్తా కొట్టింది.ఈ క్రమంలో ఆటోలో ఉన్న చింతలకాడి దత్తు అక్కడిక్కడే మృతి చెందాడు. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు గాయపడిన చింతలకాడి జగదీష్ చికిత్స నిమిత్తం తాండూరులోని జిల్లా ఆసుపత్రికి తరలించారు.

పరిశీలించిన వైద్యులు పరిస్థితి విషమంగా ఉందని హైదరాబాద్ కు రిఫర్ చేశారు. చెలక జగదీష్ స్వల్ప గాయాలతో బయట పడ్డాడు. ప్రమాదంలో గాయపడిన కుమ్మరి కాలేష్ ను కుటుంభీకులు తాండూరు పట్టణంలోని బాలాజీ ఆసుపత్రిలో చికిత్స చేయిస్తున్నారు. మరోవైపు ప్రమాదంలో మృతి చెందిన దత్తును కుటుంభీకులు ఇంటికి తీసుకెళ్లారు. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు దత్తు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తాండూరులోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి మార్చురికి తరలించారు.



